RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 28, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 29 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## నేనే రాజునైతే సీన్ వేరేలా ఉంటుంది

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



- దేశానికి డెమోక్రట్లు అత్యంత ప్రమాదకరమని.. తనపై జరిగిన హత్యాయత్నానికి ఒకరకంగా వాళ్లే కారణమని ఆరోపించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశానికి డెమోక్రట్లు అత్యంత ప్రమాదకరమని.. తనపై జరిగిన హత్యాయత్నానికి ఒకరకంగా వాళ్లే కారణమని మిగతా 2లో

## పోరు ఆపితే తెరుస్తాం

- హోర్ముజ్ జలసంధిని దిగ్బంధం నుంచి విముక్తి కల్పించి యుద్ధానికి చరమగీతం పాడితే హోర్ముజ్ జలసంధి గుండా విదేశీ వాణిజ్యనౌకల రాకపోకలకు మార్గం సుగమం చేస్తామని ఇరాన్ కొత్త ప్రతిపాదనలను తెరమీదకు తెచ్చింది.



హోర్ముజ్ జలసంధిని దిగ్బంధం నుంచి విముక్తి కల్పించి యుద్ధానికి చరమగీతం పాడితే హోర్ముజ్ జలసంధి గుండా విదేశీ వాణిజ్యనౌకల రాకపోకలకు మార్గం సుగమం మిగతా 2లో

## న్యాయవ్యవస్థపై గౌరవం.. కానీ సత్యాగ్రహం తప్పదు: కేజ్రీవాల్

- ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ , మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మంగళవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించారు.
- మహాత్మా గాంధీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ , మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మంగళవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. మహాత్మా గాంధీ స్మారకం వద్ద మిగతా 2లో

## 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య లేఖ
- రిజర్వేషన్లపై కోర్టులో ఉన్న స్టే ఎత్తివేతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని సూచన
- తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం మిగతా 2లోం

## బీజేపీతో కలవబోనని దేవుడిపై ఒట్టేస్తారా?

- విలీనం గురించి కవిత మాట్లాడిన దానికి కేసీఆర్ సమాధానమివ్వాలి
- రాష్ట్రంలో ఏం జరుగుతోందో ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తే కేసీఆర్‌కు తెలుస్తుంది
- కేసీఆర్‌కు కుటుంబ సభ్యులతోనే ప్రమాదం... ఆయన చావును కోరుకునే మూర్ఖులు కాంగ్రెస్‌లో లేరు
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి, ఇంకో కూటమి మధ్యే పోటీ
- మా కూటమిలో సీపీఐ, సీపీఎం, కోదండరాం పార్టీలుంటాయి...
- పీసీ ఘోష్ నివేదిక విషయంలో బీఆర్ఎస్‌కు దొరికింది సింపుల్ రిలీఫ్ మాత్రమే..
- కాళేశ్వరంపై విచారణ కోరుతూ సీబీఐ డైరెక్టర్‌ను కలుస్తాం
- 50% లోక్‌సభ సీట్లు పెంచాలని మోదీ, కిషన్‌రెడ్డికి ఏ దేవుడు చెప్పాడు?
- ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే కొలిక్కి వస్తుంది... దాన్ని కోర్టు పర్యవేక్షిస్తోంది

**ఆ కూటమిలో ఎవరుంటారో?**

**వాళ్ల దగ్గరున్న అధికారాన్ని గుంజుకున్నా...**

**ఎలిమినేషన్ జరుగుతోంది**



బీజేపీతో భవిష్యత్తులో కలవబోమని తాను నమ్మే దేవుడిపై ఒట్టేసి కేసీఆర్ చెప్పగలరా అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అసలు బయటకే రాకుండా ఫామ్‌హౌస్‌లో ఉన్న వ్యక్తికి రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం లేకపోతే బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయడం గురించి ఎందుకు చర్చ జరుగుతోందని, ఈ విలీనం గురించి కవిత మాటలకు కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సోమవారం మండలి కాన్ఫరెన్స్ హాల్ లో ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... 'బీఆర్ఎస్‌కు గతం మాత్రమే... భవిష్యత్తు లేదు. అసలు పార్టీ ఉంటుందో, మూసేస్తారో... మిగతా 2లో

## దేవుళ్లను అవమానిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి



- హిందూ దేవుళ్లను అవమానించినా, హిందువుల మనోభావాలను దెబ్బతీసినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు కోరారు.
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నట్లు చెప్పారు.
- టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రామచందర్‌రావు రూ.20 లక్షలు విరాళంగా ఇచ్చారు.

హిందూ దేవుళ్లను అవమానించినా, హిందువుల మనోభావాలను దెబ్బతీసినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు కోరారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన మీడియాతో మిగతా 2లో

## రైల్వే స్టేషన్ల అప్రోచ్ రోడ్లపై నిర్లక్ష్యం వద్దు.. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ

**రైల్వే అభివృద్ధి పనుల్లో జాప్యం..చొరవ తీసుకోవాలి**

- హైదరాబాద్ నగరంలో ఇప్పటికే ఉన్న సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించేందుకు కేంద్ర చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను ని భారీ ఎత్తున నిర్మించింది.
- నగరంలోని రద్దీని తగ్గించేందుకు అత్యంత కీలకమైన ఈ చర్లపల్లి రైల్వే టెర్మినల్, పునరాభివృద్ధి చెందుతున్న సికింద్రాబాద్ స్టేషన్ల వద్ద అప్రోచ్ రోడ్ల విస్తరణ, భూసేకరణ పనులను తక్షణమే చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు.



హైదరాబాద్ నగరంలో ఇప్పటికే ఉన్న సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించేందుకు కేంద్ర చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను భారీ ఎత్తున నిర్మించింది.నగరంలోని రద్దీని తగ్గించేందుకు అత్యంత కీలకమైన ఈ చర్లపల్లి రైల్వే టెర్మినల్, పునరాభివృద్ధి చెందుతున్న సికింద్రాబాద్ స్టేషన్ల వద్ద అప్రోచ్ రోడ్ల విస్తరణ, మిగతా 2లో

## ఈమె రాష్ట్రాన్ని, ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు



అవినీతిలో ఇద్దరూ ఇద్దరే : రాహుల్ గాంధీ

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అయితేనే మిగతా 2లో

## తేజస్వీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఉత్సవ విగ్రహాల్లా వ్యవహరించారు

**ముఖ్యమంత్రి స్థాయిలో ఆ మాటలు, కూతలేంటి?**

- ఇదో చిల్లర ప్రభుత్వం... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫైర్
- కనీసం ధాన్యం కొనుగోలు కూడా చేతకావడం లేదు..
- బొందలో పడినట్లైందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు
- బీఆర్ఎస్ ఎంపీలు ఉండి ఉంటే రణరంగం సృష్టించేవారు



'ఇది ఒక చిల్లర ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్థాయిలో ఆ మాటలేంటి, ఆ కూతలేంటి? రాష్ట్రంలో ఏం జరుగుతోందో నాకు అర్థం కావడం లేదు. బొందలో పడినట్లు అయిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వానికి కనీసం ధాన్యం కొనుగోలు కూడా చేతకావడం లేదు. ధాన్యం కొనుగోలుపై మంత్రివర్గ ఉపసంఘం ఏ ర్పాటు అంటూ ప్రచారం మిగతా 2లో

## కుటుంబ వివాదాలతో కేసీఆర్ సతమతం



- సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు బీజేపీ కుట్ర
- దేశ స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు సేవదళ్ అప్రతిహతంగా తన సేవలను కొనసాగిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు.

దేశ స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు సేవదళ్ అప్రతిహతంగా తన సేవలను కొనసాగిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు.గాంధీ భవన్‌లో జరిగిన సేవదళ్ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా 2లో

## కొందరు ఐపీఎస్ లు మా ఫోన్లు హ్యాక్ చేస్తున్నారు

- బీఆర్ఎస్ నేతల ఫోన్లు, ఇంటి ముందు కెమెరాలను హ్యాక్ చేస్తున్నారన్న హరీశ్
- బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను రప్పించారని ఆరోపణ
- బీఆర్ఎస్ నేతల ఫోన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాపింగ్ చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు.
- సీఎం రేవంత్‌రెడ్డి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, నేనే రాజు..నేనే మంత్రి అని అంటున్న రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్తారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.
- కాంగ్రెస్‌కు వంతపాడుతున్న అధికారులను వదిలిపెట్టేది లేదని ఈ సందర్భంగా హరీశ్ రావు హెచ్చరించారు
- బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ అధికారులు కోర్టులు, జైళ్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని హెచ్చరించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ బోగస్**

**ఆ అధికారులను వదిలిపెట్టేదే లేదు**

**రాబోయేది తమ ప్రభుత్వమేనని వార్నింగ్**



బీఆర్ఎస్ నేతల ఫోన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాపింగ్ చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, నేనే రాజు..నేనే మంత్రి అని అంటున్న రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్తారని మిగతా 2లో

## ఈశాన్య రాష్ట్రాలకు బడ్జెట్‌లో 10శాతం నిధులు



- ఈశాన్య రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులను ఈ ప్రాంతం కోసమే కేటాయిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ వెల్లడించారు.
- మూడు రోజుల పర్యటనలో భాగంగా మిజోరాం చేరుకున్న ఆయన, సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో

## నేనే రాజునైతే సీన్ వేరేలా ఉంటుంది

ఆరోపించారు. ఈ క్రమంలో మీడియాపైనా ఆయన చిందులు తొక్కారు. "నేరాల విషయంలో మీడియా, డెమోక్రట్లు ఒకేలా ఉన్నాయి. నేను మాత్రం చాలా స్ట్రాంగ్‌గా ఉన్నా. నో కింగ్స్ ఆందోళనలో పాల్గొన్న వ్యక్తే నాపై హత్యాయత్నం చేశాడు. నేరస్తుడు వైడ్ అవేక్స్ అనే టీంలో సభ్యుడిగా ఉన్నాడు. నో కింగ్స్ నిరసనలకు కొందరు కుట్రదారులు ఫండింగ్ చేశారు. రాజుల్లేరు.. నేను రాజును కాదు. నేనే గనుక రాజును అయితే సీన్ వేరేలా ఉండేది" అని అన్నారాయన. సీబీఎస్ '60 నిమిషాలు' కార్యక్రమంలో జరిగిన ఇంటర్వ్యూలో ట్రంప్ పై వ్యాఖ్యలు చేశారు. తనపై జరిగిన హత్యాయత్నం గురించి స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షులపై హత్యాయత్నం కొత్తేం కాదు. అది ఎప్పుడూ జరిగేదే. గతంలో గతంలో అబ్రహం లింకన్, మెక్ కిన్లే, కెనెడీలపైనా జరిగాయి. డెమోక్రట్ల విషపూరిత ప్రసంగాల వల్లే ఇలా జరుగుతోంది. వాళ్లు అమెరికాకు అత్యంత ప్రమాదకరం" అని అన్నారాయన. అదే సమయంలో కాల్పులకు దిగిన నిందితుడు కోలో టోమస్ ఎలెన్ చేసిన సంచలన ఆరోపణలను సీబీఎస్ ప్రతినిధి నోరా ఓడోనెల్ ప్రస్తావించారు. అయితే.. "నేను రేపిస్ట్‌ను కాదు" అంటూ ట్రంప్ ఆమెపై ఆయన ఫైర్ అయ్యారు.

## పోరు ఆపితే తెరుస్తాం

చేస్తామని ఇరాన్ కొత్త ప్రతిపాదనలను తెరమీదకు తెచ్చింది. ఒమన్ నుంచి పాకిస్తాన్‌కు చేరుకున్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఈ మేరకు తమ ప్రతిపాదనలకు హెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి తెలియజేశారు. వీటిని అమెరికాకు పాక్ అందజేయనుంది. వీటిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విముఖత చూపొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇరాన్ మంత్రి అరాఘ్చి సోమవారం రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. తమ సార్వభౌమత్వం కోసం పోరాడుతున్న ఇరానియన్లను ఈ సందర్భంగా పుతిన్ పొగిడారు. తర్వాత పశ్చిమాసియా యుద్ధం, హోర్ముజ్ దిగ్బంధం, అమెరికా షరతులు, ఇరాన్ డిమాండ్లు తదితర కీలకాంశాలపై అరాఘ్చి, పుతిన్ విస్తృతంగా చర్చించుకున్నారని రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్ తెలిపింది. "పశ్చిమాసియాలో శాంతిస్థాపన కోసం రష్యా తన శక్తిమేరకు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఇరాన్‌తో వ్యూహాత్మక బంధం బలోపేతానికి కృషిచేస్తాం"అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ స్పష్టంచేశారు. ఒమన్ నుంచి భారత్‌కు వస్తున్న రసాయనాల ట్యాంకర్ ఎంటీ చిరాన్7పై ఇరాన్ గన్‌బోట్లు హెచ్చరిస్తూ కాల్పులు జరిపాయి. ఏప్రిల్ 25వ తేదీన జరిగిన ఈ కాల్పులఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హోర్ముజ్‌కు వాయవ్యంగా ఒమన్‌కు చెందిన షినాస్ పోర్ట్ సమీప జలాల గుండా నౌక వెళ్తున్నప్పుడు ఈ ఘటన జరిగింది. నౌకలోని 17 మంది భారతీయనావికులకు ఎలాంటి గాయాలుకాలేదని కేంద్ర షిప్పింగ్, పోర్ట్‌లు, వాటర్‌వేస్ శాఖ డైరెక్టర్ మన్‌దీప్ సింగ్ రంధావా తెలిపారు.

## న్యాయవ్యవస్థపై గౌరవం.. కానీ సత్యాగ్రహం తప్పదు: కేజ్రీవాల్

పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బెయిల్‌పై విడుదలైన తర్వాత కేజ్రీవాల్.. గాంధీ స్మారకాన్ని సందర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కేజ్రీవాల్, సిసోడియాలతో పాటు ఢిల్లీ మాజీ సీఎం అతిశీ మర్లెనా, ఆప్ ఎమ్మెల్యేలు, పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. రాజ్‌ఘాట్ సందర్శన అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ పోరాటం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ మద్యం స్కాం కేసు కోర్టుకు సంబంధించిన విషయమని.. తాము భారత న్యాయ వ్యవస్థను, కోర్టులను పూర్తిస్థాయిలో గౌరవిస్తామని స్పష్టం చేశారు. తమపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈకేసులో న్యాయవ్యవస్థ తమను నిర్దోషులుగా గుర్తించిందని, అందుకే బెయిల్ మంజూరు చేసిందని కేజ్రీవాల్ గుర్తు చేశారు. తమ నిజాయతీకి ఇదే నిదర్శనమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తలెత్తిన కొన్ని అసాధారణ పరిస్థితుల కారణంగా తాను సత్యాగ్రహం చేయాల్సి వస్తోందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజల ముందుకు వెళ్తానని ఆయన సంచలన ప్రకటన చేశారు. మరో సత్యగ్రహం తప్పదని.. మోదీ ప్రభుత్వానికి కేజ్రీవాల్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. అనంతరం హైదరాబాద్ విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకోవాలని కృష్ణయ్య హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. ఈ రిజర్వేషన్ల అంశంపై కోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో ప్రభుత్వం బీసీలను అణచివేసే ప్రయత్నం చేసినప్పటికీ, వారి సత్తా ఏంటో ఎన్నికల్లో నిరూపించుకున్నారని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికలలో 53 శాతం, మున్సిపల్ ఎన్నికలలో 68 శాతం మంది బీసీలు గెలిచారని గణాంకాలతో వివరించారు. ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ సంఘాల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. పభుత్వం బీసీలను అణచివేసేందుకు ప్రయత్నించినప్పటికీ పంచాయతీ ఎన్నికలలో 53శాతం, మున్సిపల్‌లో 68 శాతం బీసీలు గెలిచి సత్తా చాటారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై కోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను ఆయన కోరారు

## దేవుళ్లను అవమానిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

మాట్లాడారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నట్టు చెప్పారు. టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రామచందర్‌రావు రూ.20 లక్షలు విరాళంగా ఇచ్చారు. తన కుమార్తె ఆముక్త, కుమారుడు అవనీష్ చేతులమీదుగా ఈ విరాళం డీడీలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. మరోవైపు రామచందర్‌రావు జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు 67 కిలోల కేక్ కట్ చేశారు. కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రామచందర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ వచ్చేనెల 10న రాష్ట్ర పర్యటనకు వస్తున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీఆర్ఎ?సలు ఇక దుకాణాలు బంద్ చేసుకోవాల్సిందే అని రామచందర్‌రావు చెప్పారు. తెలంగాణ రాజకీయాల్లో మార్పునకు మోదీ బీజం వేయబోతున్నారని ఆయన తెలిపారు. తన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడారు. 'నా జీవితంలో ఎన్నడు కూడా వేడుకలు చేసుకోలేదు. 2029లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అదే అసలయిన వేడుక. ఇది. ఆరంభం మాత్రమే' అని ఆయన వ్యాఖ్యానించారు. 'రాష్ట్ర రాజకీయాల్లో కొన్ని విచిత్రమైన పరిస్థితులు కొనసాగుతున్నాయి.

## కుటుంబ వివాదాలతో కేసీఆర్ సతమతం

ఆయన, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, రాష్ట్రంలోని బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిని సేవదళ్ ఎండగడుతుందని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలోని స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. దేశంలో రాజ్యాంగ విలువల రక్షణకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్, నేడు తన కూతురు కవిత అడిగే ప్రశ్నలకే సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కేసీఆర్ కుటుంబం సొంత వివాదాలతో సతమతమవుతోందని, వారు ప్రజల సమస్యల గురించి కాకుండా కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్‌ను ఆదరించిన ప్రజలు, ఇప్పుడు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని.. తెలంగాణలో బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ఈ ఘనత (క్రెడిట్) అంతా సోనియా గాంధీకే దక్కుతుందని ఆయన పునరుద్ఘాటించారు. "తెలంగాణ కోసం సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే.. కేసీఆర్ తన పాలనతో రాష్ట్రాన్ని 50 ఏళ్లు వెనక్కి నెట్టారు" అని మండిపడ్డారు. తెలంగాణ పునర్నిర్మాణం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో సెక్యులర్ ఓట్లను అడ్డదారిలో తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దుయ్యబట్టారు. ఇందులో భాగంగానే ఎస్ఐఆర్ (సర్)ను చేపడుతోందన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్లతో సోమవారం గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్‌లు సమావేశమయ్యారు.

## ఈశాన్య రాష్ట్రాలకు బడ్జెట్‌లో 10శాతం నిధులు

ఈశాన్య రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులను ఈ ప్రాంతం కోసమే కేటాయిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ వెల్లడించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మిజోరాం చేరుకున్న ఆయన, సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బంగ్లాదేశ్, మయన్మార్ దేశాల నుంచి మన దేశంలోకి డ్రగ్స్, అక్రమ ఆయుధాల సరఫరా జరుగుతున్నట్లు సమాచారం ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భద్రత దృష్ట్యా అక్రమ రవాణాపై మిజోరాం ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, సరిహద్దుల వద్ద నిఘాను కట్టుదిట్టం చేయాలని డీజీపీ సహా ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో రోడ్డు, రైల్వే, ఎయిర్, టెలికమ్యూనికేషన్ రంగాల్లో మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు శాస్త్రీయమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి బండి సంజయ్ సూచించారు.

# బీజేపీతో కలవబోనని దేవుడిపై ఒట్టేస్తారా?

కొత్తగా వచ్చే పార్టీ గురించి మనకెందుకు? ప్రతి కదలికకు ఒక ఉద్దేశం ఉంటుంది. ఆ ఉద్దేశం నెరవేరిన తర్వాత ఆ కదలిక నిస్తేజం అయిపోతుంది. తెలంగాణ ఏర్పాటు కోసం శ్రీకృష్ణ కమిటీ, రాష్ట్రానికి చెందిన మంత్రుల కమిటీలు కూడా అలాగే నిస్తేజం అయిపోయాయి. ఇప్పుడు బీఆర్ఎస్‌ది కూడా అదే పరిస్థితి. బీఆర్ఎస్ చచ్చిన శవంతో సమానం. శవానికి ఎంత అలంకరణ చేసినా లేచి వచ్చేది ఉండదు. 2001--14 వరకు ఆ పార్టీని ఉద్యమం, ఆ తర్వాత పదేళ్లు అధికారం బతికించాయి. ప్రజలు భరించలేనంత స్థాయికి వారి చెలాయింపు చేరుకున్నప్పుడు ఆ కుటుంబం, పార్టీ వద్దని ప్రజలు నిర్ణయించుకున్న తర్వాత 2023లో అధికారం నుంచి దించారు. కేసీఆర్ కుటుంబానికి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. పంపకాల్లో తేడాలతోనే కుటుంబ కుంపటి వచ్చింది. వాళ్లంతా ఒకటే. ఆ తానులోని ముక్కలే. కేసీఆర్ కిందపడి దెబ్బతగిలితే గ్రీన్‌చానెల్ ఏర్పాటు చేసి ఆసుపత్రికి పంపించా. నేనే వెళ్లి పరామర్శించా. ఆయన అసెంబ్లీకి వస్తే వెళ్లి యోగక్షేమాలు కనుక్కున్నా. హిందూ సమాజంలో కుటుంబ పెద్ద చనిపోతే వారసులకు అధికార వారసత్వం వస్తుంది. కేసీఆర్ కుటుంబానికే ఆయన చావు అవసరం ఉంటుంది. కేసీఆర్ పోతే ఆయన ఆస్తి, పార్టీ, పార్టీ పేరిట ఉన్న ఆస్తులు, ఫామ్‌హౌజ్‌లు నాకు రావు. వాళ్ల దగ్గర ఉన్న అధికారాన్ని గుంజుకున్నా. ఇంకా ఆయన చావుతో నాకేం సంబంధం? కొడుక్కో, అల్లుడికో, కూతురికో ఉండొచ్చు. ఆయన బతికుంటే అధికారం రాదని, ఏదైనా చేద్దామని వారు అనుకుంటారేమో? ఆయన నాకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమే. శత్రువు కాదు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు ఈజీ. ఆయన విశ్రాంతి తీసుకుంటున్న ఓ ప్రజాప్రతినిధి. విశ్రాంతి తీసుకునే వారి చావును కోరుకునే మూర్ఖులు కాంగ్రెస్‌లో లేరు. కేసీఆర్‌కు మందులిచ్చే ఆయన సంతకం పెట్టించుకుంటే మిగిలిన ముగ్గురి ఆశలు గల్లంతే అవుతాయి. అందుకే వారిలో ఎవరితో ఎక్కువ ప్రమాదమన్నది కేసీఆరే విశ్లేషించుకోవాలి.

కోర్టు ఏం చెప్పింది..?

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై కేసీఆర్, హరీశ్‌రావులు కమిషన్ ఏర్పాటు చట్టబద్ధం కాదని ప్రకటించాలని కోర్టును అడిగారు. కానీ కోర్టు చట్టబద్ధమేనని చెప్పింది. నోటీసులివ్వకుండా అభియోగాల నిర్ధారణ సరైంది కాదని, సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో మాత్రం సాంకేతికంగా వారికి సింపుల్ రిలీఫ్ వచ్చింది. ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టును అడిగారు. మా అడ్వొకేట్ జనరల్ స్వయంగా ఇదే విషయాన్ని కోర్టుకు చెప్పారు. ఇందులో వారికి లభించిన ఊరట ఏంటో అర్థం కాలేదు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పీసీ ఘోష్ కమిషన్ నివేదికల ఆధారంగా బాధ్యులెవరో విచారించాలని మేం సీబీఐని అడిగాం. వెంటనే విచారణ కోరుతూ నేను, మంత్రి ఉత్తమ్ సీబీఐ డైరెక్టర్‌ను కలుస్తాం. కేంద్రంపై ఒత్తిడి తెస్తాం. సీబీఐ విచారణ వద్దని బీజేపీని ప్రసన్నం చేసుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీ వెళ్లారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మేడిగడ్డ బరాజ్ సందర్శన అధికారిక కార్యక్రమం. దీంతో సంబంధమున్న అధికారులంతా వస్తారు. కేంద్ర మంత్రులు పాల్గొనే అధికారిక కార్యక్రమాలకు రాష్ట్ర అధికారులు కూడా వెళ్తారు. అలా వెళ్లారని మేం కూడా సస్పెండ్ చేయాలా? ఫార్ములా--ఈ రేస్ కేసులో ఏసీబీ చార్జిషీట్ దాఖలు చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు తొందరలోనే ఓ కొలిక్కి వస్తుంది. రాష్ట్రంలో మాకు రాజకీయ ప్రత్యర్థి ఎవరన్నది ఇప్పుడే చెప్పలేం. ఎలిమినేషన్ ప్రాసెస్ జరుగుతోంది. వాళ్లలో కొట్టుకుని ఎవరు బయటకు వస్తారో రమ్మనండి. అప్పుడే మేం వారిని ఢీ కొంటాం. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి, ఇంకో కూటమి మధ్యనే పోటీ ఉంటుంది. మా కూటమిలో సీపీఐ, సీపీఎం, కోదండరాం పార్టీలుంటాయి. వాళ్ల కూటమిలో ఎవరుంటారో తెలియదు. మాది కార్మిక, కర్షక కూటమి. వాళ్లది ధృతరాష్ట్ర కూటమి.

ఆ నాలుగు వేటికవే..!

దేశంలో ఇప్పుడు నాలుగు అంశాలు చర్చలో ఉన్నాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల డీలిమిటేషన్, లోక్‌సభ సీట్ల పెంపు, జమిలి ఎన్నికలపైనే అందరి దృష్టి ఉంది. మహిళా రిజర్వేషన్లు ఇప్పుడున్నది ఉన్నట్టు అమలు చేస్తే ఆరు నెలల్లో అమల్లోకి వస్తాయి. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు వర్తింపచేయొచ్చు. జనాభాను క్రమబద?ధకరిస్తూ ఆయా రాష్ట్రాల్లో ఇప్పుడున్న పార్లమెంటు స్థానాల పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్ కూడా ఏడాదిన్నరలో చేయొచ్చు. ఇక, లోక్‌సభ స్థానాల పెంపుపై కూడా ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ పెంపునకు ఎంచుకున్న విధానానికే మేం వ్యతిరేకం. విధివిధానాలు ఖరారు చేసి రాష్ట్రాల మధ్య అంతరం రాకుండా అన్ని రాజకీయ పక్షాలతో చర్చించాలి. శిఖండి రాజకీయాలు చేయొద్దు. లోక్‌సభలో 2/3 వంతు మెజార్టీ లేదని, రాదని తెలిసి కూడా బిల్లులు పెట్టి మా నెత్తిమీద టెంకాయలు కొడదామనుకున్నారు. బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఐదు రాష్ట్రాల ఎన్నికలు దీనికి రిఫరెండం అని చెప్పమనండి. అసలు 50 శాతం సీట్లు పెంచాలని కిషన్‌రెడ్డి, మోదీలకు ఏ దేవుడు చెప్పాడు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

రాజ్యసభలో మాట్లాడొచ్చు కదా?

బీజేపీ ఎంపీ తేజస్వీ వ్యాఖ్యలపై మా పార్టీ ఎంపీలు మాట్లాడింది బీఆర్ఎస్ వారికి కనిపించలేదా? వినిపించలేదా? మా ఎంపీలు చామల కిరణ్, కావ్య, మల్లురవి మాట్లాడారు. లోక్‌సభలో కుస్తీలు పట్టలేరు కదా? తేజస్వీ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎంపీలు రాజ్యసభలో మాట్లాడారు. మీ మధ్య చీకటి ఒప్పందం లేకుంటే విలీనం గురించి చర్చలు ఎందుకు చేస్తున్నారు? విలీనం గురించి కవిత చెప్పిన విషయాలపై ఎప్పుడైనా మాట్లాడారా? కేసీఆర్ మాటలు, చేతల గురించి కవిత లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పండి. మన మనిషి కాదు, మర మని, ఆయన చుట్టూ పందికొక్కులు, దోపిడీ దొంగలున్నారన్న దానికి సమాధానం చెప్పండి. కవిత ఇంటిగుట్టు కుండబద్దలు కొట్టింది. తొలుత దానికి సమాధానం చెబితే కేసీఆర్ నిజాయితీ ఏంటో బయటపడుతుంది' అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చుని చంద్ర బాబు స్పష్టం చేశారు. భవిష్యత్తు అంతా విద్యుత్ వాహనాలదేనని , వీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు.

# కొందరు ఐపీఎస్ లు మా ఫోన్లు హ్యాక్ చేస్తున్నారు

మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇవాళసంగారెడ్డి జిల్లా కంది జైలులో బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌ను హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు కేసులు పెట్టి జైలులో పెట్టారని మండిపడ్డారు. ఫేక్ సర్క్యులర్ అని అన్నందుకు క్రిశాంక్‌ను జైలులో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వంతపాడుతున్న అధికారులను వదిలిపెట్టేది లేదని ఈ సందర్భంగా హరీశ్ రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ అధికారులు కోర్టులు, జైళ్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని హెచ్చరించారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందనేది కల్ల మాత్రమేనన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తుంటే రేవంత్ రెడ్డి వంద కోట్లతో ప్యాలెస్ కట్టుకోవడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. సన్నవడ్లకు బోనస్ ఇస్తారో లేదో సీఎం తేల్చాలని ఐదారు కిలోల తరుగు తీస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? అని నిలదీశారు. రైతులు 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల దగ్గర పడిగాపులు కాస్తుంటే శనగలు, సన్ ఫ్లవర్ కొనే నాథుడే లేడని మీ మంత్రులు నిద్రపోతున్నారా? మీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులతో పాటు ఇతర ఎమ్మెల్యేల ఫోన్లను, వారి ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరాలను ప్రైవేట్ హ్యాకర్ల ద్వారా కొందరు ఐపీఎస్ అధికారులు హ్యాక్ చేస్తున్నారని, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. మంగళవారం కంది మండల కేంద్రంలో గల సెంట్రల్ జైలులో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్ ను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావులతో కలిసి జైలులో పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొందరు ఐపీఎస్ అధికారులు బెంగుళూరు నుంచి తీసుకువచ్చిన ప్రైవేటు హ్యాకర్స్ ద్వారా తమ ఫోన్ లను, ఇంటి ముందు గల సీసీ కెమెరాలు హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపణలు చేశారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని ఆ ఐపీఎస్ అధికారులు రిటైర్డ్ అయినా వదిలిపెట్టమని హెచ్చరించారు. విచారణ జరిపిస్తామని, స్వంత ఖర్చులతో కోర్టు చుట్టూ తిరగాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ తోపాటు మరో ఏడుగురిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని ఆరోపించారు. 308 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తే మెజిస్ట్రేట్ కొట్టివేశారని స్టేషన్ బెయిల్ ఇచ్చే కేసులలో జైల్లో పెడుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ కార్యకర్తలపై, నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. క్రిశాంకు ప్రశ్నించిన వాటికి సమాధానం చెప్పలేక బెయిల్ వచ్చే సమయంలో పిటి వారెంట్ తెచ్చి మళ్ళీ జైల్లో పెడుతున్నారని అన్నారు. రైతు డిక్లరేషన్ భోగసాని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. శనగలు కొనుగోలు ఆపివేశారని, జొన్నల కొనుగోలు కేంద్రాలను ఇప్పటివరకు ప్రారంభించలేదని, ఐదారు కిలోల తాలును తీస్తున్నారని, ధాన్యానికి ఇస్తామన్న బోనస్ 1560 కోట్లు ఎగ్గొట్టారని అన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని మీ పాలనలో రెండున్నర సంవత్సరాలుగా రైతులు, విద్యార్థులు ,ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని 420 హామీల గురించి ప్రజలకు తెలిసిపోయిందని, రాబోయేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, పట్నంమాణిక్యం ,కాసాల బుచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మనోహర్ గౌడ్, షేక్ సాబేర్, మల్లా గౌడ్ , పెరుమాండ్ల నర్సింలు, జలంధర్ రావు, వాజిద్, శ్రావణ్ రెడ్డి, కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులతో పాటు ఎమ్మెల్యేల ఫోన్లను, వారి ఇళ్ల ముందున్న సీసీ కెమెరాలను ప్రైవేట్ హ్యాకర్ల ద్వారా కొందరు ఐపీఎస్ అధికారులు హ్యాక్ చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కొందరు ఐపీఎస్ అధికారులు బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను రప్పించి తమ వ్యక్తిగత సంభాషణలు, సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్నారని మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు రిటైర్ అయినా వదిలిపెట్టమని, రాబోయేది తమ ప్రభుత్వమేనని హెచ్చరించారు. బాధ్యులైన వారు సొంత ఖర్చులతో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు.

# రైల్వే అభివృద్ధి పనుల్లో జాప్యం..చొరవ తీసుకోవాలి

భూసేకరణ పనులను తక్షణమే చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ముఖ్యంగా చర్లపల్లి స్టేషన్ అవసరాల దృష్ట్యా ఎఫ్.సి.ఐ గోడౌన్ రోడ్డును 200 అడుగులకు, భరత్ నగర్, ఈసీ నగర్ వైపు ఉన్న రహదారులను 100 అడుగులకు విస్తరించడంతో పాటు, పార్కింగ్ కోసం సుమారు 5.70 ఎకరాల భూమిని కేటాయించాల్సిన అవసరం ఉందని. అలాగే రైల్వే శాఖ ఇప్పటికే నిధులు జమ చేసినందున స్టేషన్‌కు నీటి సరఫరా కనెక్షన్‌ను త్వరగా పూర్తి చేయాలని కిషన్ రెడ్డి తన లేఖలో కోరారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఉత్తర టెర్మినల్ వద్ద ప్రయాణికుల రాకపోకలకు వీలుగా ఆల్ఫా హోటల్ నుంచి రథీఫైల్ బస్టాండ్ వరకు ఉన్న రహదారిని 120 అడుగులకు విస్తరించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యలపై పలుమార్లు లేఖల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి గతంలోనే అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. కావున నగర రవాణా వ్యవస్థకు ఎంతో కీలకమైన ఈ మౌలిక సదుపాయాల కల్పనపై ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా చొరవ చూపి, భూసేకరణ, రోడ్ల విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో రద్దీని తగ్గించేందుకు చేపట్టిన చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ మరియు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల్లో జాప్యంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గతంలో తాను రాసిన లేఖలకు స్పందన లేకపోవడం మరియు క్షేత్రస్థాయిలో పనులు ముందుకు సాగకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ప్రధాన స్టేషన్లపై పెరుగుతున్న ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ విషయంలో, పెరిగిన ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా అప్రోచ్ రోడ్ల విస్తరణ అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఎఫ్‌సీఐ గోడౌన్ వైపు 200 అడుగులు, భరత్ నగర్ మరియు ఈసీ నగర్ వైపు 100 అడుగుల వెడల్పుతో రోడ్లను విస్తరించాలని, అలాగే పార్కింగ్ కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో పునరాభివృద్ధి చేస్తున్న తరుణంలో, ఆల్ఫా హోటల్ నుండి రేతిఫైల్ బస్ స్టేషన్ వరకు రోడ్డును 120 అడుగులకు విస్తరించడం ప్రాజెక్టులో కీలకమని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# తేజస్వీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఉత్సవ విగ్రహాల్లా వ్యవహరించారు

చేసుకోవడం దుర్మార్గం. దళారుల ప్రమేయం లేకుండా వెంటనే వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. రైతుబంధు పథకాన్ని నిర్వీర్యం చేసి ఒక్కో దఫాలో ఒక్కో ఎకరాకు డబ్బులు ఇస్తూ రైతులను ప్రభుత్వం వంచిస్తోంది..' అని కేసీఆర్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చేలా క్షేత్రస్థాయిలో ఒత్తిడి తెచ్చేందుకు పోరాటం కోసం నడుం బిగించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై పోరాటం ఉధృతం చేయాలన్నారు. భారత్ రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ పాల్గొన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజా ప్రతినిధులు సహా సుమారు 400 మంది పార్టీ ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. వారి నుంచి వివిధ అంశాలపై కేసీఆర్ సలహాలు, సూచనలు స్వీకరించారు. సుమారు రెండు గంటల పాటు నేతలను ఉద్దేశించి మాట్లాడారు. 'బీఆర్ఎస్‌కే తెలంగాణ పట్ల తడి, ఆర్తి ఉంది. తేజస్వీ సూర్య అనే వెధవ తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోలుస్తూ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఉత్సవ విగ్రహాల్లా నిశ్చలంగా మారారు. వారి ని?రక్షియాపరత్వం స్పష్టంగా కనిపించింది. అదే లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటే రణరంగంగా మారేది. మహిళా రిజర్వేషన్ బిల్లును ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నట్లు కనిపించింది. బీజేపీ మహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టి దేశ ప్రజలను గందరగోళానికి గురి చేసింది. మహిళలకు చట్ట సభల్లో మూడింట ఒక వంతు రిజర్వేషన్లు కల్పించాలని గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం శాసనసభ, శాసన మండలిలో తీర్మానం చేసి పంపింది. మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలి. తెలంగాణ ఉద్యమ సమయంలో నేను అనేక రకాలుగా అవమానాలు, క్షోభను అనుభవించా. హైదరాబాద్ లేని తెలంగాణకు అంగీకరిస్తే వెంటనే ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని కాంగ్రెస్ అధినేత సోనియా చెప్పినా నేను అంగీకరించలేదు. జై తెలంగాణ అనిపించేందుకే 2009లో టీడీపీతో పొత్తు పెట్టుకున్నా..' అని కేసీఆర్ చెప్పారు. 'ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్)పై పశ్చిమ బెంగాల్, బిహార్ తరహాలో లక్షలాది మంది ఓట్లు తొలగించిన నేపథ్యంలో బూత్ స్థాయిలో పార్టీ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సుమారు 15 వేల దొంగ ఓట్లు నమోదు కావడం వల్లే బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమి పాలైనట్లు గుర్తించాం. 'సర్'లో అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం మినహా గ్రామ స్థాయి మొదలుకుని అన్నిరకాల కమిటీలు రద్దు చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో త్వరలో పార్టీ సభ్యత్వ నమోదు జరుగుతుంది.

# ఈమె రాష్ట్రాన్ని, ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు

ఉద్యోగం వస్తుందని, సామాన్యులకు ఎదురుచూపులే మిగులుతు న్నాయని అన్నారు. అవినీతిలో ప్రధానమంత్రి మోదీకి దీదీ ఏమాత్రం తక్కువ కాదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ విమర్శించారు. 'టీఎంసీ అవినీతి గురించి బెంగాల్ ప్రజలందరికీ తెలుసు. ప్రధానమంత్రి మోదీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ ఎప్పుడూ దీదీ జోలికి వెళ్లలేదు. ఎందుకంటే అసలైన పోరాటం టీఎంసీతో కాదనే విషయం వాళ్లకు బాగా తెలుసు. బీజేపీతో పోరాటం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమే. బీజేపీ ఓట్ల చోరీ చేస్తుంది. ఓట్ల చోరీతోనే మహారాష్ట్ర, హర్యానాలో వాళ్లు గెలిచారు' అని రాహుల్ ఆరోపించారు. బీజేపీ, టీఎంసీ అవినీతే వల్లే పశ్చిమబెంగాల్ అతలాకుతలమైందని, రాష్ట్ర యువత నిరాశానిస్పృహల్లో ఉన్నారని, మహిళలకు భద్రత లేదని, ఆ కారణంగానే ప్రజలు మార్పును కోరుకుంటున్నారని రాహుల్ చెప్పారు. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పాత్ర చాలా కీలకమని, బీజేపీని ఓడించ గలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడే పార్టీ అని, బీజేపీతో ఎట్టిపరిస్థితుల్లోనూ తాము రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ ప్రజలను ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర నిర్వహించిందని, ప్రధానమంత్రి మాత్రం దేశాన్ని విడగొట్టేందుకు నిరంతరం యాత్రలు సాగిస్తుంటారని విమర్శించారు. 56 అంగుళాల ఛాతీ ఉందని చెప్పుకునే ప్రధానమంత్రి అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇతర యూఎస్ నేతల ముందు తలవంచుతారని విమర్శించారు. సుభాష్ చంద్రబోస్, మహాత్మాగాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఎన్నడూ ఎవరికీ తలవంచలేదని, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసి, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గిన ఎందరో నేతలు ఎవరి ముందు తలవంచలేదని, వారే నిజమైన దేశభక్తులని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ , పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆయన ఆరోపించారు. తన చర్యలతో మమతాబెనర్జి బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని, సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత, సౌభ్రాతృత్వం.. మరోవైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం, హింస మధ్య పోరాటం జరుగుతోందని న్నారు. హుబ్లీ జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటున్నారని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింపజేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో 70 శాతం బంకులు మూతపడటం అత్యంత దారుణమని, దీనిని అత్యవసర పరిస్థితిగా గుర్తించి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. "దేశంలో ఎక్కడా లేని ఇంధన కొరత ఏపీలోనే ఏర్పడినందుకు చంద్రబాబు సిగ్గుపడాలి. ప్రజలను ఎర్రటి ఎండలో కిలోమీటర్ల మేర నిలబెట్టడం కూటమి పాలనా వైఫల్యానికి నిదర్శనం" అని మండిపడ్డారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సర్పంచ్ వినోద్ రాథోడ్**

**ముఖ్య అతిథిగా.. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ... లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది అన్నారు.. కాట్రావత్ అచ్చాలి ఎన్టీఆర్ తండా ఈ యొక్క కార్యక్రమంలో.. ముఖ్య అతిథిగా.. మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎమ్మార్వో, స్థానిక మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, తోపాటు మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అని పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ విలేకరులకు తెలియజేశారు

# గంగారం గ్రామంలో మహిళలకు అవగాహన సదస్సు

**= లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పంపిణీ = సర్పంచ్ దేవేందర్ నాయక్**

**ముఖ్య అతిథిగా.. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి**




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో.. సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలోని తెలంగాణ ప్రభుత్వం మహిళ అవగాహన కార్యక్రమం ఉదయం టీనేజ్ ఎంప్లాస్మెంట్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో.. సర్పంచ్ దేవేందర్ నాయక్ చేతులు మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెట్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా... మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎమ్మార్వో అప్పలనాయుడు, పాల్గొన్నారు



గంగారం గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తో పాటు ఉపసర్పంచ్ మహేందర్ వార్డు మెంబర్ మోహన్ నాయక్ ఎం రవి ఎం దేవా వీఆర్వో శ్రీనివాస్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# కేసీఆర్ మాఎంపీలను విమర్శించడం నీకు తగదు

**-ఎంపీ కావ్య**



హనుమకొండ(నేటి శుభోదయం ప్రతినిధి) : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ ఎంపీలను అవమానించడం నీకు తగదని వరంగల్ ఎంపీ కడియం కావ్య మంగళవారం హనుమకొండలో మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలను అవమానించడంపై ఆమె మండిపడ్డారు. తెలంగాణ విభజన అంశంపై ఎంపి తేజస్వి సూర్య చేసిన వాక్యాలను పార్లమెంట్ వేదికగా ఖండించి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసినట్లు ఆమె గుర్తు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్లో ముక్తకంఠంతో ఖండించారని ఆమె పేర్కొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్షమాపణ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కెసిఆర్ లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆమె తీవ్రంగా విమర్శించారు.

# పాపిరెడ్డిగూడ అవాజీమియా పడకల్ లో రూ.82 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**తాండ్ర వీరేందర్ రెడ్డి కోరిక నెరవేర్చినందుకు కృతజ్ఞతలు**

**తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట్ మాజీ జడ్పిటిసి**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని అవాజీమియా పడకల్ గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి ఇది ఒక కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని



తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ రోడ్డు నిర్మాణం కీ.శే. తాండ్ర వీరేందర్ రెడ్డి చిరకాల కోరిక కాగా, అది నెరవేరడం పట్ల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కొండారెడ్డిపల్లిలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**ప్రభుత్వ విద్యకు ప్రోత్సాహం -- గ్రామ అభివృద్ధికి ఆదర్శంగా పల్లె కుటుంబం**

**92 మంది విద్యార్థులకు పల్లె బ్రదర్స్ ఉచిత సైకిళ్లు**

**సేవా స్ఫూర్తి ప్రశంసించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో పల్లె బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న 92 మంది విద్యార్థులకు ఉచిత సైకిళు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సంకల్పం మరియు చిత్తశుద్ధితో చేసే సేవలో నిజమైన పరమార్థం దాగి ఉంటుందని పేర్కొన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పల్లె బ్రదర్స్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువులతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, సైకిళు వారికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతో మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తు చేశారు. విద్యార్థుల ప్రయాణ సౌలభ్యం కోసం, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సైకిళ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. తమ తల్లిదండ్రులు పల్లె పద్మమ్మ, వెంకటయ్య జ్ఞాపకార్థం గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.భవిష్యత్తులో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా ఉచిత సైకిళ్లు పంపిణీ చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె బాలేశ్వర్, గూడ వీరేశం, విశాల శ్రావణ్ రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి

**ఆడపిల్ల ఆశలకి అండగా నిలిచిన కవితా కరుణాకర్ రెడ్డి**



కేశంపేట,నేటి శుభోదయ:కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి ముందుకు వచ్చారు. గ్రామానికి చెందిన తాడూరు చిట్టెమ్మ--నర్సింలు దంపతుల కుమార్తె సంధ్య వివాహం ఈ నెల 29న జరగనున్న నేపథ్యంలో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించారు. ఆడపిల్ల పెళ్లి కోసం రూ.10,000 ఆర్థిక సహాయం అందించి తమ సేవా మనసును చాటుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు చేయూత అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. గ్రామంలో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే ముందుండి సహాయం చేయడం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో పరస్పర సహకారం పెంపొందించడమే తన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య, కావలి వసంత, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, గుత్తి శేఖర్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కందన శివయ్య, నాగిళ్ల యాదయ్య, ఖజా అలీ, సుభాన్ రెడ్డి, కానుగుల చెన్నయ్య, కావలి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ 2 లక్షల ఐదు వేలు విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో "స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి కందాళ ఉపేందర్ రెడ్డి రూ రెండు లక్షల ఐదు వేల రూపాయలు విరాళం అందించారు రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య కు దేవాలయ నిర్మాణ కమిటీ, భైరవునిపల్లి గ్రామ గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మే నెల 11న శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం భైరవునిపల్లి గ్రామంలో మే 9-12 వరకు జరుగే శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని మే 11 న అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఆయన సతీమణి కందాళ విజయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘీయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ, భైరవునిపల్లి గౌడ సంఘం తెలిపారు.

# బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, సముచిత పోషకాహారం హక్కు**

**– విద్యా నాణ్యత పెంపుతో పాటు పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి**



పెద్దపల్లి, ఏప్రిల్-28, నేటిశుభోదయ :బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బాలల సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సలయ్, అంగన్వాడీ సేవలు, ప్రీ-ప్రైమరీ విద్య, బాలల సదనాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, సముచిత పోషకాహారం, సురక్షిత వాతావరణం పొందే హక్కు ఉందని స్పష్టం చేశారు. ఏ చిన్నారికి అయినా సమస్యలు ఎదురైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలో విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు నాణ్యత పెంపుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల చదివే సామర్థ్యం (ఓ ఆర్ ఎఫ్ ), పఠన అవగాహన (ఆర్ సీ ) వంటి సూచికల్లో గణనీయమైన మెరుగుదల నమోదైందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు సమతుల్య పోషకాహారం అందిస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఆర్.బీ.ఎస్.కే కార్యక్రమం ద్వారా పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ఏ ఆరోగ్య సమస్య ఉన్నా తక్షణ చికిత్స అందిస్తున్నామని, అవసరమైతే శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం బాల్యవివాహాల రహిత గ్రామంగా ఎంపికైన పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్‌ను అందజేశారు. బాల్యవివాహాల నిర్మూలనలో గ్రామ ప్రజలు చూపిన చైతన్యం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ రావు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం చీఫ్ పీఆర్వో మధుకు టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నివాళి



నల్గొండ, మిర్యాలగూడ, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చీఫ్ పీఆర్వో మారబోయిన మధు హఠాన్మరణం పట్ల టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మంగళవారం మిర్యాలగూడలో జరిగిన మధు అంత్యక్రియలకు యూనియన్ నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా మధు వివిధ దినపత్రికలలో చేసిన రచనలను, ఆయన వృత్తి నైపుణ్యాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.మధు మరణంతో జర్నలిస్ట్ లోకం ఒక మంచి అనుభవం ఉన్న మిత్రుడిని కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మధు కుటుంబ సభ్యులను కలిసి, వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ ఓ మధుసూదన్ సేవలు మరువలేనివి

**– మధుసూదన్ సంతాప సభ లో టి జే ఎఫ్ నేతలు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ ఓ మధుసూదన్ సేవలు మరువలేనివని, పత్రిక రంగంలో జర్నలిస్టుగా మారగాని మధుసూదన్ తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్నారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం మారగాని మధుసూదన్ సంతాప సభ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో చిర్రా రవి, వెన్నబోయిన సాంబశివరావు లు మాట్లాడారు.ఖమ్మం జిల్లాలో ఆంధ్రజ్యోతి బ్యూరో గా అదేవిధంగా వివిధ దినపత్రికలలో మధుసూదన్ పని చేశారని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ఓ ప్రస్తుతం విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. మధుసూదన్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటం వద్ద జర్నలిస్టులు పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, వనం నాగయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి విక్కీ గోపి, ఉపాధ్యక్షులు రేపాక యాదగిరి , పులి శ్రీను, వర్కింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి , సహాయ కార్యదర్శి మూలా జీవన్ రెడ్డి, రోసి రెడ్డి, మోదుగు శ్రీధర్, ఆర్. కే. , ప్రసాద్, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీను, బోడ పట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఆశావహులు

## – ఎం పి టిసి, జడ్ పి టి సి ఎన్నికలపై కీలక నిర్ణయం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారా అని అశావహులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. అయితే, వారందరికి నిరాశే ఎదురయ్యేలా పరిణామాలు ఉన్నాయి. తెలంగాణలో కొనసాగుతున్న పాలనాపరమైన ప్రక్రియలు, విద్యా సంవత్సరం మార్పుల నేపథ్యంలో జులై చివరి వరకు స్థానిక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలుస్తోంది. మే, జూన్ నెలల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన గణన ప్రక్రియలో అధికార యంత్రాంగం నిమగ్నం కానుంది. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటి సర్వే జరగనుండటంతో, అధికారులందరూ ఈ విధుల్లోనే ఉండనున్నారు.

**- మరోవైపు ఉద్యోగుల బదిలీలు**

ఇక ప్రభుత్వం మే 1 నుంచి మే 31 వరకు ఉద్యోగుల బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేసింది. ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది బదిలీల ప్రక్రియ ఈ నెలంతా కొనసాగనుంది. జూన్ 1 నుంచి మళ్లీ బదిలీలపై నిషేధం అమలులోకి రానుంది. ఈ లోపు ఎన్నికల నిర్వహణ అసాధ్యమని స్పష్టమవుతోంది. అదేవిధంగా జూన్‌లో పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల పెంపు, బడుల బాగు వంటి కార్యక్రమాలపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఉపాధ్యాయులు అడ్మిషన్ల పనుల్లో ఉండటం వల్ల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశం ఉంది.




**- రాజకీయ సమీకరణాలు**

గత ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయని అశావహులు భావించారు. అయితే, ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల ఖరారుకు కులగణన లేదా తాజా జనాభా గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ ముగియకుండా నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం జూలై చివరి నాటికి జనగణన సర్వేతో పాటు ఉద్యోగుల బదిలీల ప్రక్రియలు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలల్లో ఎన్నికలను నిర్వహించేలా కనిపిస్తోంది. అప్పటి వరకు మండల, జిల్లా పరిషత్‌లు స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనే కొనసాగనున్నాయి.

# డీజిల్, పెట్రోల్, గ్యాస్ కొరత లేకుండా చూడాలి

**-ధాన్యం కొనుగోలు చేయాలి**



ఏన్కూర్, నేటి శుభోదయ::డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ కొరత లేకుండా చూడాలని, రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తదితర డిమాండ్లతో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూర్ మండల తహసిల్దార్ శేషగిరిరావు కి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.... ఏన్కూర్ మండలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేకుంటే మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు బాలాజీ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుడ్ల వెంకటేశ్వరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జాస్తి జనార్ధన్ రావు, సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ భూక్య లక్ష్మ, బానోత్ శ్రీనివాస్, పదిమల బూసి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ దివాకర టి.ఎస్ కు

# టీఎన్జీవోస్ యూనియన్ ఘన స్వాగతం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్ ని మంగళవారం ఐ.డి.ఓ.సి. కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఉద్యోగ సంఘాలు ప్రజల్లో మంచి పేరు, విశ్వాసం సంపాదించేలా పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలని అన్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, సంఘాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ దివాకర ని కోరారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల దిశగా తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్.జైపాల్, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, అస్లాం ఖాన్, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, ఏలూరి కోణార్ హరికృష్ణ, రాధిక రెడ్డి, టీఎన్జీవోస్ కల్లూరు యూనిట్ అధ్యక్షులు కె.పెద్ద పుల్లయ్య, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు ఎం వీరయ్య, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు ఫజల్, మెడికల్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్ టీఎన్జీవోస్ నాయకులు వెక్కిరాల శ్రీనివాస్, శంకర్, చంద్రశేఖర్, పవన్, వెంకట్ రెడ్డి, కోమలి, అబ్దుల్ రావుఫ్, విజయలక్ష్మి, ఫాతిమా, రమ్య, దేవేందర్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ కొరత తో రైతులకు (వరి కోతలు) ఇక్కట్లు

**- వరి కోత మిషన్లు, రైతు ట్రాక్టర్లు కు డీజిల్ కొరత రాకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలి**



వైరా, నేటి శుభోదయ ::: వ్యవసాయ అవసరాలకు వరికోత మిషన్స్, రైతుల ట్రాక్టర్లు కు డీజిల్ కొరత రాకుండా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత ఐదు రోజులుగా డీజిల్ కొరత రావడం వల్ల వరి కోత మిషన్లు, రైతుల ట్రాక్టర్లు కు డీజిల్ అందుబాటులో లేక వరి కోతలు ముందుకు సాగడం లేదని అన్నారు, మరోవైపు వాతావరణ మార్పులు వల్ల రైతులకు ఇక్కట్లు పడుతున్నారు అని అన్నారు. పెట్రోల్ ,డీజిల్ నో స్టాక్ బోర్డులు , ధాన్యం కొనుగోలు కేంద్రాలు కాటాలు లేవు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు నుంచి బస్తాలు తరలింపు కి లారీలు లేవు ఖమ్మం జిల్లాలో రైతులు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు అని ఖమ్మం జిల్లా అధికారులు దృష్టి సారించాలని కోరారు.

# డీజిల్, పెట్రోల్ కొరతను నివారించండి

**-జాగర్లమూడి రంజిత్ కుమార్ .**



ఏన్కూర్, నేటి శుభోదయ::: పెట్రోల్ పెట్రోల్,డీజిల్ కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార అని, వెంటనే పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . పెట్రోల్, డీజిల్ కొరత వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు నీ,పెట్రోల్, డీజిల్ యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయని , ప్రజలు పెట్రోల్ బంక్ కి క్యూ కడుతున్నారు అయినప్పటికీ పెట్రోలు దొరకటం లేదని తెలిపారు.ప్రభుత్వాలు ఎలాంటి కొరత లేదని పదేపదే నొక్కి చెబుతున్నప్పటికీ బంక్ లో నో స్టాక్ బోర్డు పెడుతున్నారని వాటిని సరి చేసి పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చేయాలని,బ్లాక్ లో ఎక్కవ ధరలకు అమ్మే బంకు ల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# షటిల్ క్రీడా పోటీలను ప్రారంభించిన

**పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మేడే దినోత్సవం సందర్భంగా స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను బివి రాఘవులు ప్రారంభించి మాట్లాడారు. ఈ దేశంలో ఎంతోమంది నైపుణ్యం కలిగిన క్రీడాకారులు గ్రామ నుండి జాతీయ స్థాయి వరకు ఉన్నారని, కానీ క్రీడల్లో రాజకీయ జోక్యం వలన నైపుణ్యం గల క్రీడాకారులు ఇంకా కింద స్థాయిలోనే ఉన్నారన్నారు. క్రీడల్లో కులమతాలకతీతంగా, రాజకీయా పార్టీలకు అతీతంగా నైపుణ్యం గల క్రీడాకారులను క్రీడలను ప్రోత్సహించాలని తెలిపారు. క్రీడలు మనకు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, క్రమశిక్షణ, పట్టుదల, జట్టు భావనను కూడా నేర్పిస్తాయి. ఒక క్రీడాకారుడు విజయాన్ని సాధించడానికి ఎన్నో కష్టాలు పడతాడో ఓటమి వచ్చినా వెనుకడుగు వేయకుండా మళ్లీ ప్రయత్నించడం నిజమైన క్రీడా స్ఫూర్తి అని అన్నారు.దేశానికి గౌరవం, వారి విజయాలు మనకు ప్రేరణగా నిలుస్తాయనీ వారి ప్రతిభను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందిస్తే, వారు మరింత గొప్ప విజయాలు సాధిస్తారన్నారు.ప్రతి ఒక్కరం ఒక క్రీడాకారుడిని ప్రోత్సహిద్దాం, మన దేశాన్ని గర్వపడేలా చేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ బుర్రి వెంకట్ కుమార్, బోడపట్ల రాజేంద్రప్రసాద్, కిన్నెర లక్ష్మణ్, గుడిపూడి శ్రీనివాసరావు, షేక్ వహీద్, యం. హరీష్, సంపత్, యం ఉపేందర్, మేడ వెంకటేశ్వర్లు, ఉప్పల రమేష్, ఉసేన్, సతీష్, శరత్, కిశోర్, అశోక్, గోపి, చిన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకోల్ సర్పంచ్ లక్ష్మమ్మ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుని పంపిణీ చేయించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలోని కల్వకోల్ గ్రామానికి చెందిన.. సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి కల్వకోల్ గ్రామానికి చెందిన గూడెపు సంతోష, పెంజల సంతోష, బక్కని శాంతమ్మ, కాసాని వినోద, ఆముదాలపల్లి బాలమణి, రేలా అరుణ, గుర్రంపల్లి పుష్పమ్మ, ఎర్ర యాదమ్మ, చెక్కులను పంపిణీ చెయ్యడం జరిగింది ఈకార్యక్రమంలో.. ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎమ్మార్వో, అప్పలనాయుడు,ఎండిఓ, కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ వీఆర్వో రాజేందర్ మరియ మండలంలో అన్ని గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులో పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మధుసూదన్

## ఆకస్మిక మృతిపట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా సంతాపం



ఖమ్మం, నేటి శుభోదయ ::: సీనియర్ జర్నలిస్టు, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పీఆర్వో మారోజు మధుసూదన్ ఆకస్మిక మృతిపట్ల సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా మధు పనిచేసినప్పుడు ప్రజాసమస్యలను వెలికి తీయటంలో, వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం లో ప్రముఖ పాత్ర పోషించారని నున్నా గుర్తు చేశారు.మధుసూదన్ మృతితో ఒక నిబద్ధత కలిగిన పాత్రికేయుని కోల్పోయామని తెలిపారు.జర్నలిజం రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించింది. మధుసూదనరావు ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతిని నున్నా నాగేశ్వర్ రావు తన ప్రకటనలో తెలియజేశారు.

## ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో

## షీ టీం ఖమ్మం ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం




ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళల భద్రతపై సామాజిక అవగాహన పెంపొందించే ఉద్దేశంతో షీ టీం, ఖమ్మం ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ మహిళల భద్రతను సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు మహిళల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, వారి హక్కులు, చట్టపరమైన రక్షణపై స్పష్టమైన అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని, సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల భద్రత ప్రతి విద్యాసంస్థకు అత్యంత ప్రాధాన్యమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. షీ టీం ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులు తమ హక్కులు, భద్రతా చర్యలపై మరింత అవగాహన పొందారని చెప్పారు. అలాగే, విద్యార్థినులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, ఏవైనా సమస్యలు ఎదురైతే నిర్భయంగా ముందుకు వచ్చి సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థినుల భద్రత కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. ప్రవంతి మాట్లాడుతూ మహిళలు తమ భద్రత విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా వేధింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. షీ టీం ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని, సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే చట్టపరంగా పూర్తి రక్షణ కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అదనంగా, సైబర్ నేరాలు, హెల్ప్‌లైన్ నంబర్లు, స్వీయ రక్షణ పద్ధతుల గురించి కూడా వివరించారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థినుల సమగ్ర అభివృద్ధిలో భద్రతా అవగాహన కీలక భాగమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో చైతన్యాన్ని పెంచి, వారి హక్కులు, బాధ్యతలపై స్పష్టతను కల్పిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏఎస్ఐ నాగయ్యతో పాటు పోలీస్ సిబ్బంది శోభారాణి, సౌజన్య, కిరణ్ హాజరై విద్యార్థినులకు మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి ఎన్. అనిత, అధ్యాపకులు, మొదటి సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.

## జనాభా గణన--2027లో సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు శ్రీకారం

**- మేయర్ పునుకొల్లు నీరజ నివాసంలో ఆన్‌లైన్ నమోదు ప్రారంభం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలో జనాభా గణన--2027లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం గణన) ప్రక్రియకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ నివాసంలో కుటుంబ, నివాస వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ ప్రభుత్వ ఎన్యూమరేటర్ ఇంటికి రాకముందే ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించ బడిందన్నారు. పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏప్రిల్ 26, 2026 నుంచి మే 10, 2026 వరకు జరిగే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం తదితర అంశాలను సులభంగా నమోదు చేయవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, మేనేజర్ జి. శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 53వ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులు పరిశీలించిన మేయర్ నీరజ

**-- పాత పెద్ద బావి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ఆదేశం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 53వ డివిజన్లో పూర్తయిన సీసీ రోడ్డు పనులను నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల నాణ్యత, ప్రజలకు కలిగే సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు.అనంతరం డివిజన్‌లో గతంలో వినియోగంలో ఉన్న పెద్ద బావిని మేయర్ పరిశీలించారు. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ఈ బావిని పునరుద్ధరించి తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బావిని పునరుద్ధరించి వాడుకలోకి తీసుకొస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మేయర్ నీరజ తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు పాత నీటి వనరులను సంరక్షించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్ఎస్పీ క్యాంప్ నర్సరీని





పరిశీలించిన మేయర్ నీరజ. ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఎస్పీ క్యాంప్‌లో ఉన్న నర్సరీని నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ, వాటి పెరుగుదల, నగర హరితాభివృద్ధికి చేపడుతున్న చర్యలను ఆమె పరిశీలించి అధికారులతో మాట్లాడారు.నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు నర్సరీల పాత్ర ఎంతో ముఖ్యమని మేయర్ తెలిపారు. ఎక్కువ సంఖ్యలో మొక్కలను పెంచి నగరంలోని పార్కులు, రహదారుల వెంట, కాలనీలలో నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా నర్సరీ నిర్వహణ, నీటి సరఫరా, మొక్కల సంరక్షణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, ఏ ఇ నరేంద్ర తేజ, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు విద్యతో ముందుకు సాగాలి


**- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28,( నేటి శుభోదయ),ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పిల్లల భద్రత వారోత్సవాల సందర్భంగా మండల స్థాయి సమీక్ష సమావేశం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, బాలికలు విద్యపై పూర్తి దృష్టి సారించి తమ లక్ష్యాల ను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని, తమ భవిష్యత్తును సక్రమంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగిస్తూ సింగింగ్, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృథా చేయకుండా కెరీర్ అభివృద్ధి, నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు . ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా కిషోర బాలికల కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో డ్రగ్స్ దుష్ప్రభావాలు, వ్యక్తిగత భద్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై వివరించారు. ఈ దశలో బాలికలు శారీరక, మానసిక మార్పులను ఎదుర్కొంటారని, అందువల్ల వారికి తగిన మార్గదర్శకత్వం, పోషకాహారం, మానసిక మద్దతు అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ వహించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బందికి మొబైల్ ఫోన్లు అందజేసి పోషణ ట్రాకింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.సురక్షిత బాలికల సాధనలో భాగంగా విద్య, ఆరోగ్యం, రక్షణ అంశాలపై సమగ్ర దృష్టి అవసరమని, ప్రతి బాలికకు భద్రమైన వాతావరణం కల్పించడం సమాజ బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బాల్యవివాహాల నివారణపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో "బాల్య వివాహం -- బ్రతుకు ఆగం" గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం, బాల్యవివాహాలను చేసుకోబోమని, ప్రోత్సహించబోమని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.సఖి వన్ స్టాప్ సెంటర్ మొబైల్ అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, ఆ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. పిల్లల భద్రతకు సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్ 1098 పోస్టర్‌ను కూడా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెంబర్ ద్వారా పిల్లలకు సంబంధించిన సమస్యలను వెంటనే అధికారులకు తెలియజేయవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, తాసిల్దారు వీరభద్రం, మండల స్థాయి అధికారులు, అంగన్వాడి సిబ్బంది, వైద్యశాఖ అధికారులు, కిశోర బాలికలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ రికార్డ్స్ అవార్డీ 'కీర్తన'




ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: స్వరమధురిమ కల్చరల్ యూనిట్ సారధ్యంలో ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన దీర్ఘ గానవల్లరిలో ప్రేక్షకాదరణ పొందిన గాయని ఎస్కే కీర్తన మూడు ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్నారు.యూనివర్సల్ బుక్స్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ అవార్డ్ ను తెలంగాణ సమన్వయకర్త ఇసనపల్లి నగేష్,గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం అవార్డ్ ను ఆ సంస్థ తెలంగాణ ముఖ్య సమన్వయకర్త వంజా మాలతినాయుడు,బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డ్ ను అతిధులు సద్గురు డా.సెల్వోజు చంద్రమౌళి,మ్యూజిక్ డైరక్టర్ వాసు, చేతుల మీదుగా అందుకున్నారు.

### ఎనర్జిక్ వాయిస్ -పవర్ ఫుల్ స్టామీనా




గాయని కీర్తన 12 గంటలపాటు అనుకున్న 111 పాటలకు మించి అదనంగా మరో 15 పాటలు ఆలపించినా ఎక్కడా అలసట,నీరసించిన దాఖలాలు కనిపించలేదు.ప్రారంభంలో వున్న అదే ఎనర్జీతో కూడిన గళంతో అన్ని పాటలు పాడారని,పవర్ఫుల్ వాయిస్ తోపాటు మరికొన్ని పాటలు పాడగల స్టామీనా గాయనిలో వుందని ప్రత్యక్షంగా వీక్షించిన యావత్ ప్రేక్షకులు అభిప్రాయపడడం గమనార్హం. స్టేజీ మీద ఆమె కదలికలు హూందాగా వున్నాయని,క్రమశిక్షణాయుతంగా వ్యవహరించడంతోపాటు అనవసరమైన సంజ్ఞలు లేకుండా సిన్సియర్ గా కనిపించారని ఏకాగ్రతతో అనుకున్న లక్ష్యం సాధనకోసం ఒకే ధ్యాసతో పాడారని కితాబులందుకున్నారు.రికార్డ్ సాధించాలనే కలను త్రికరణశుద్ధిగా విజయవంతంగా నెరవేర్చుకోగలిగారని పలువురు వ్యక్తపరిచారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో
# అందుబాటులోకి పెట్రోల్, డీజిల్




ఖమ్మం, నేటి శుభోదయ ::: గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటంతో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.



### - ఎంపీ రవిచంద్ర కు పెట్రోలియం డీలర్ల కృతజ్ఞత


పెట్రోల్ డీజిల్ కొరతపై చొరవ చూపాలని తాము కోరిన వెంటనే ఆయా కంపెనీల ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరింపజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా మెరుగుపడినందున.. అన్ని బంకులు ఎప్పటిలాగానే యధావిధిగా వినియోగదారులకు తమ సేవలందిస్తాయని పేర్కొన్నారు.

## జిల్లాలో ఇంధన సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
### జిల్లా కలెక్టర్ అంకిత్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28,( నేటి శుభోదయ),జిల్లాలో పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన జిల్లావ్యాప్తంగా ఇంధన సరఫరా, ధాన్యం కొనుగోలు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా ఇంధన కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఇంధనం అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. తహసీల్దారులు క్షేత్ర స్థాయిలో పెట్రోల్ బంకులను సందర్శిస్తూ స్టాక్, ఇండెంట్ వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా లోపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కరించాలని ఆదేశించారు. పెట్రోల్,డీజిల్ బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టాలని, ఎవరైనా బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు చేపడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కూడా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం సేకరణలో పారదర్శకత పాటిస్తూ తేమ శాతం, బరువు కొలతలు వంటి అంశాల్లో నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష నిర్వహిస్తూ మండలాల వారీగా పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో డేటా ఖచ్చితత్వం, సమగ్రతను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలను సమర్థవంతంగా అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## పరీక్షా ఫలితాల నేపథ్యంలో
## విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
### - ఆందోళనకు తావు ఇవ్వవద్దు
### ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి
### : జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: పదవ తరగతి పరీక్షల ఫలితాలు విడుదల కానున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా , ఫలితాల కారణంగా ఎటువంటి ఆందోళన, నిరాశ, లేదా తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దు.విద్యార్థులకు ముఖ్య సూచనలను సూచించారు. పరీక్షా ఫలితాలు మీ జీవితాన్ని నిర్ణయించవు. ఫలితాలు కేవలం ఒక అంకె మాత్రమే; అవి మీ మొత్తం ప్రతిభను తెలియజేయవు. ఆశించిన ఫలితం రాకపోతే అది ఓటమి కాదు, ఒక పాఠం మాత్రమే. జీవితంలో విజయానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి; ఒక పరీక్ష మాత్రమే అంతిమం కాదు. మీలో ఉన్న నైపుణ్యాలు, పట్టుదల, కృషి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి.ఒత్తిడిగా అనిపించినప్పుడు ఒంటరిగా ఉండకుండా, తల్లిదండ్రులు లేదా స్నేహితులతో మాట్లాడండి.మీ ఆరోగ్యం అత్యంత విలువైనది; దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకండి.తల్లిదండ్రులకు ముఖ్య సూచనలు: పిల్లలపై అనవసర ఒత్తిడి చేయవద్దు; ప్రేమతో, సహనంతో మాట్లాడండి. ఫలితాల ఆధారంగా పిల్లలను మందలించడం లేదా ఇతరులతో పోల్చడం చేయవద్దు. పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకొని, వారికి ధైర్యం చెప్పండి. ఒకవేళ ఫలితాలు అనుకూలంగా రాకపోతే, అది జీవితాంతం ప్రభావం చూపదని వారికి వివరించండి. పిల్లలు నిరాశలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే వారితో మాట్లాడి, అవసరమైతే నిపుణుల సహాయం పొందండి. పిల్లలకు భవిష్యత్తులో ఉన్న ఇతర అవకాశాల గురించి అవగాహన కల్పించండి.అత్యవసర సహాయం -- తప్పనిసరిగా వినియోగించండితీవ్రమైన ఆందోళన, నిరాశ, లేదా మనోవేదన అనిపించినప్పుడు వెంటనేటెలి మానస్ సహాయవాణి -- 14416 కు కాల్ చేయండి. ఈ సేవ ద్వారా నిపుణులైన మానసిక వైద్యులు ఉచితంగా సలహాలు అందిస్తారు. చివరి సందేశం: మీ పట్టుదల, కష్టం, ఆత్మవిశ్వాసం మాత్రమే మీ విజయాన్ని నిర్మిస్తాయి. ధైర్యంగా ఉండండి -- మీ జీవితం అమూల్యం అని గుర్తు చేశారు.

## మన ఇంటిలో "అదనపు పాత్ర లు "మరొకరికి ఉపయోగం
### : సంఘ సేవకులు లంకా



ఖమ్మం, నేటి శుభోదయ ::: కొంతమంది కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ ఉంటారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఎదుటి వారిని అడగలేక ఇబ్బంది పడుతుంటారు. దీనికి తోడు అనారోగ్య సమస్యలు వెంటాడు తుంటాయి. కావున అలాంటి నిరుపేద కుటుంబాలను గుర్తించి సహాయం చేపించటమే ఈ హెల్పింగ్ హోమ్ ముఖ్య ఉద్దేశం. మధిర పట్నం లో అజాద్ రోడ్డు లో ప్రముఖ సంఘ సేవకులు, మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న హెల్పింగ్ హోమ్ ద్వారా మన ఇంటిలో అదనంగా వాడని వస్తువులు, అదనపు వంట పాత్రలు స్టీల్ బొచ్చెలు, కొన్ని నూతన పాత బట్టలు దయార్ధ హృదయులు కొండయ్య గృహం వద్ద వితరణ చేయగా వాటిని ఆపదలో వున్నా వారు నిరు పేద కుటుంబాలుకు పంచి పెడుతూ నిత్యం ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తున్నారు.

## ట్రైబల్ మ్యూజియం సందర్శించిన బీఈడీ కళాశాల విద్యార్థినిలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28,( నేటి శుభోదయ),గిరిజన బీఈడీ కళాశాలలో శిక్షణ పొందుతున్న 200 మంది విద్యార్థినిలు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన ట్రైబల్ మ్యూజియంని గిరిజన బి.ఎడ్, కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపక బృందం విద్యార్థినిలతో కలిసి సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ దుర్గాభవాని అన్నారు. మంగళవారం బీఈడీ విద్యా ప్రణాళికలో ఒక అంశమైన ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా గిరిజనుల నేపథ్యం వారి జీవన విధానం వారి యొక్క కళా కృతులు, వారి వృత్తులకు సంబంధమైనటువంటి అంశాలు వారి యొక్క సాంప్రదాయాలు తదితర అంశాలను



అన్నిటిని ఒక వేదికగా రూపొందించబడినటువంటి గిరిజన మ్యూజియంను సందర్శించి అందులోని కళాఖండాలను ఆసక్తిగా తిలకించి అన్ని విషయాల ను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారని అన్నారు. తరతరాలుగా గిరిజనుల జీవన విధానాన్ని ప్రతిబింబించే గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేసినటువంటి అనేక అంశాలు విద్యార్థినిల కు అధ్యాపక బృందాన్ని ఆకట్టుకున్నాయని అన్నారు. గిరిజనుల విశిష్టత వారికి ప్రకృతితో ఉన్నటువంటి సంబంధాల్ని కళ్ళకు కట్టినట్టు బాహ్య ప్రపంచానికి చూపించగలిగేటువంటి అద్భుతమైనటువంటి మ్యూజియాన్ని ప్రాజెక్టు అధికారి శ్రీ బి రాహుల్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయమని వారికి ఈ సందర్భంగా యావత్ గిరిజన సమాజం పక్షాన, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. బీఈడీ విద్యార్థులు వారి కోర్సులో భాగంగా ప్రతి విద్యా సంవత్సరం ఒక ఫీల్డ్ ట్రిప్ నిర్వహించాల్సి ఉందని అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరం విద్యార్థులను గిరిజన మ్యూజియంని సందర్శింప చేసి గిరిజనుల నేపథ్యాన్ని ప్రతిబింబించే అనేక అంశాలు ఒకే చోట ఉండటం అనేది ఒక మంచి విషయంగా భావించి ఇక్కడకు తీసుకు రావడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైనటువంటి ఎన్నో విషయాల్ని ఈ సందర్భంగా మ్యూజియం ద్వారా విద్యార్థులు తెలుసుకోగలిగారని ఆమె అభిప్రాయపడ్డారు. పూర్తిగా గిరిజన నేపథ్యంతో ఉన్నటువంటి గిరిజన బిఈడి కళాశాల విద్యార్థులు గిరిజన మ్యూజియం సందర్శించటం ద్వారా గిరిజనుల యొక్క జీవన విధానంతో పాటు ప్రకృతితో వారు మమేకమయ్యేటువంటి విధానాల్ని కళ్ళకు కట్టినట్లు తెలియజేసే మ్యూజియంని సందర్శించటం ఎంతో ఆనందం దాయకమని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ చొరవతో అత్యద్భుతం గా మ్యూజియం నిర్వహణ కొనసాగుతుందని, ఇది భవిష్యత్ తరాలకి మరింత మేలు చేస్తుందని బాహ్య ప్రపంచానికి గిరిజనుల సంస్కృతి అందరికీ అర్థమయ్యేలా చేయడంలో మ్యూజియం నూటికి నూరు శాతం సత్ఫలితాలను అందిస్తుందని, ఇలాంటి ప్రయత్నం గిరిజనుల యొక్క గొప్పతనం ప్రపంచానికి చాటినట్లు అవుతుందని ప్రిన్సిపల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం భోజన కార్యక్రమాలు ముగించుకొని అధ్యాపకులు విద్యార్థినిలు కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , కోదండరాం ధనలక్ష్మి, రాంబాబు, నవీన్, హనుమంతరావు, ఉపేందర్, అరుణ, పరిహిన్, శ్రీనివాస్ మరియు బి.ఎడ్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ నకు పాల్పడితే కఠిన చర్యలు
### కృత్రిమ కొరతను సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు.
### పెట్రోల్, డీజిల్ నిల్వలపై జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దు : ఎస్పీ రోహిత్ రాజు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28,( నేటి శుభోదయ),పెట్రోల్,డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ నకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. కొంతమంది అధిక ధరలకు విక్రయించాలనే దురుద్దేశ్యంతో కృత్రిమ కొరతను సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని,వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంయమనం పాటించాలని కోరారు.ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో గానీ,ఇతర ప్రదేశాల్లో గానీ ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా,అధిక ధరలకు విక్రయించినా,వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పెట్రోల్,డీజిల్ లేదనే వదంతులు నమ్మి ఇండ్లలో పెట్రోల్,డీజిల్ నిల్వలు చేసుకోవద్దని,అవసరమైన మేరకే మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు. ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
## ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్
### రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ ను సమర్థవంతంగా నిర్వహించాలి -- అధికారులకు ఆదేశాలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28,( నేటి శుభోదయ),టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా స్వీకరిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ధారించడానికి ఉపయోగిస్తున్న మాయిశ్చరైజింగ్ యంత్రం పనితీరును కలెక్టర్ పరిశీలించారు. తేమ శాతం నిర్ధారణలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి వెంటనే కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణ, టోకెన్ పంపిణీ వ్యవస్థపై సమగ్ర సమాచారం సేకరించారు. టోకెన్లను సమయానికి జారీ చేసి రైతులు అనవసరంగా వేచి ఉండకుండా చూడాలని, ప్రతి రైతుకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సరైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రతి నమోదు ఖచ్చితంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి రైతు లాభపడేలా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. తనిఖీలు తాసిల్దార్ వీరభద్రం సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు.
### :జిల్లా వ్యవసాయ అధికారి.



ఏన్కూరు, నేటి శుభోదయ::నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య అన్నారు. ఏన్కూరు మండల కేంద్రంలోని రైతు వేదిక లో వ్యవసాయ సంబంధించిన అవగాహన పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాన్స్ఫర్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 99 రోజుల ప్రజా పరిపాలనలో భాగంగా రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది పత్తి, వరి విత్తనాలను సరిపడ అందుబాటులో ఉంచుతామని, ఎరువుల కొరత ఉండే అవకాశం ఉందని అయినప్పటికీ ఎరువుల ను అందుబాటులో ఉంచుతామని అన్నారు. రైతులు పంట మార్పిడి చేసుకోవాలని కోరారు. పత్తి వేసే రైతులు విత్తనాలు ముందుగా వేయటం వల్ల రైతులు నష్టపోతున్నారని వర్షపాతం తగినంతగా ఉండి భూమిలో తేమశాతం ఉంటే పత్తి విత్తనాలు వేసుకోవాలని ఆయన తెలిపారు. రైతులకు అన్ని విషయాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పంట చేతికొచ్చిన వెంటనే కాల్చవద్ద ని దీనివల్ల భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నరసింహారావు, భవ్య, నవ్య ,లహరి, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలి
### = ఎంపీడీవో శైలజ రెడ్డి




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) :ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహేశ్వరం మండలంలో కిషోర బాలికలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఒకేసారి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసి బాలికల హక్కులు, భద్రతపై చైతన్యం కల్పించారు.మహేశ్వరం మండల మహిళా సమాఖ్య భవనంలో జరిగిన ప్రధాన సమావేశంలో బాల్య వివాహాల నివారణ, బాలికల విద్య, మహిళలపై హింస నివారణ వంటి కీలక అంశాలపై వివరణాత్మకంగా చర్చించారు. 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు వివాహాలు జరపకూడదని, ప్రతి ఆడపిల్ల తప్పనిసరిగా చదువు కొనసాగించాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడం సమాజ బాధ్యతగా భావించాలని, మహిళలపై ఎలాంటి హింస జరిగినా ఎదుర్కొనే ధైర్యం పెంపొందించుకోవాలని అవగాహన కల్పించారు.అలాగే కిశోర బాలికల అభివృద్ధి కోసం 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలతో ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంఘాల ద్వారా బాలికలకు నాయకత్వ లక్షణాలు, స్వీయ రక్షణ, ఆరోగ్య అవగాహన వంటి అంశాల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. టీనేజ్ వయస్సులో గర్భధారణకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల అనుమతి లేకుండా వివాహాలు చేసుకోవద్దని స్పష్టంగా సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు విభాగ ప్రతినిధులు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మండల సమాఖ్య సభ్యులు, సీసీలు, కిశోర బాలికలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో బాలికల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించి, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహణ
## 57 సంస్థలతో 1799 ఉద్యోగ అవకాశాలు
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్- 28, నేటిశుభోదయ :పెద్దపల్లి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, టాస్క్ మరియు డీట్ సంయుక్తంగా మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్‌లో మొత్తం 57 సంస్థలు పాల్గొంటుండగా, సుమారు 1799 ఉద్యోగ అవకాశాలు లభ్యమవుతున్నాయని తెలిపారు. టెలికాం ఒ కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్ ఒ బీపీవో , సేల్స్ ఒ మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో ఈ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని యువతను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయడం, వారికి నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. టాస్క్ మరియు డీట్ ద్వారా ఇప్పటికే శిక్షణ పొందిన పలువురు యువత ఈ తరహా జాబ్ డ్రైవ్‌ల ద్వారా ఉద్యోగాలు సాధించి మంచి స్థాయికి చేరుకున్న విషయం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఎస్సి , ఇంటర్, ఇటిఐ , డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, ఎంబీఏ తదితర అర్హత కలిగిన ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ డ్రైవ్‌ను ఒక మంచి అవకాశంగా తీసుకుని తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లతో హాజరుకావడంతో పాటు, డీట్ పోర్టల్‌లో నమోదు చేసుకుని అప్లై చేయాలని సూచించారు.జిల్లా యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి మద్దతు అందిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజా దర్బార్
### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 30 న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 04.00 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ మొదటి సమావేశంలో ఇచ్చిన మాట ప్రకారం 30 వ తేదీ గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషిచేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం తీసుకున్నామని, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులు, బ్లాక్,మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,శ్రేణులు అందరు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయగలరని కోరారు.

## మామిడి మేళా ను ప్రారంభించిన మధుసూదన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళను ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఖమ్మం జిల్లా అధికారి ఎం మధుసూదన్ మంగళవారం రోటరీ నగర వీధి వ్యాపారుల ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి అనిత, అపర్ణ, డివిజన్ కార్పొరేటర్ మీరా పాల్గొన్నారు. రైతులు బానోత్ రవీందర్, బోడ భద్రు మామిడి స్టాల్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా టీడీపీ ఆఫీస్ పక్కన ఉన్న వెజిటబుల్ మార్కెట్లో కూడా మామిడి పండ్లు అమ్మకానికి ఉంచినట్లు రైతులు పేర్కొన్నారు...

## పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా

- పెట్రోల్, డీజిల్ నిల్వలపై ప్రజలు ఆందోళన చెందవద్దు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, నేటి శుభోదయ ::: పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా వుందని, ప్రజలు ఆందోళన చెందవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా, వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ లేదని, ఏ ఒక్కరూ భయపడాల్సిన పనిలేదని, ఎవరూ అపోహలు నమ్మి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవద్దని, అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని కోరారు. ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## నాంపల్లి లో సేవాదళ్ సమర్థ శిక్షణ శిబిరం.. పాల్గొన్నవి.జగదీశ్వర్ గౌడ్ ,యలమంచి ఉదయ్ కిరణ్




శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న "సమర్థ-శిక్షణ శిబిరం"లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ,మియాపూర్ యువనాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, సేవాదళ్ అనేది కేవలం ఒక సంస్థ కాదని, క్రమశిక్షణ, సేవా భావం, త్యాగం అనే విలువలపై నిలిచిన శక్తివంతమైన వేదిక అని పేర్కొన్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల హక్కుల కోసం పోరాడుతూ, స్వాతంత్ర్య సమరం నుండి సామాజిక న్యాయం వరకు కీలక పాత్ర పోషించిందని తెలిపారు.కాంగ్రెస్ అంటే సేవ... సేవ అంటే ప్రజల గెలుపు. ప్రజల పక్షాన పోరాటమే సేవాదళ్ ధర్మం అని ఆయన పేర్కొన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని బలపరచడం, ప్రతి కార్యకర్తను సేవా దిశగా తీర్చిదిద్దడం ఈ శిక్షణ శిబిరం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ శిబిరం ద్వారా సేవాదళ్ కార్యకర్తలు నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యలపై అవగాహన, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను అలవరుచుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దే వేదికగా ఈ శిక్షణ శిబిరం నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు విజయభాస్కర్ రెడ్డి , సౌందర్య రాజన్ , ప్రణీత్,రత్నాచారి,సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెట్రోల్, డీజిల్ కొరత నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన, మండల తహసిల్దార్ కు వినతి..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28,( నేటి శుభోదయ),భద్రాచలం పట్టణంలో గత రెండు, మూడు రోజులు గా పెట్రోల్ కొరతతో వాహన వినియోగదారులు, వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పెట్రోల్, డీజిల్ కొరత నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ కొరత నివారించాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వరరావు కు వినతి పత్రం అందించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పెట్రోల్, డీజిల్ కొరత నివారణకు చర్యలు చేపడతామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంబి నర్సారెడ్డి,గడ్డం స్వామిలు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పలు పెట్రోల్ బంకు యజమానులు "నో స్టాక్ బోర్డులు" పెడుతున్నారని కొన్ని బంకుల వద్ద వందలాది వాహనాలు బార్లు తీరి వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలకులు పెట్రోల్ డీజిల్ కొరత లేదని, అన్ని చర్యలు చేపడుతున్నామని ప్రగల్బాలు పలకడం సోచనీయమన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా జిల్లా కలెక్టర్ గారు పెట్రోల్ డీజిల్ కొరత లేదని ప్రకటన చేయడం ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందని అన్నారు. పెట్రోల్ డీజిల్ కొరత లేకుంటే పెట్రోల్ బంకులు ఎందుకు మూతపడతాయని ప్రశ్నించారు. అదేవిధంగా వంట గ్యాసు తో పాటు వ్యాపారస్తులకు డొమెస్టిక్ గ్యాస్ సరఫరా సక్రమంగా అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి భద్రాచలం పట్టణంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతను నివారించేందు కు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, అజయ్ కుమార్, కుంజా శ్రీనివాస్, ధనకొండ రాఘవయ్య, భూపేంద్ర, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, బి జె ఎల్ పి దాసు, ముత్తయ్య, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్, కొరసా రవి, కారు అడ్డ యూనియన్ నాయకులు సుబ్బారావు, ఖలీలు, భాష్యం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...




## గండుగలపల్లిలో పూర్వ మిత్రుల సందడి



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంగళవారం పలు ప్రాంతాలకు చెందిన ఆయన పాత మిత్రులు, సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పరిధిలోని గండుగలపల్లిలో గల మంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది.పాల్వంచ, పినపాక, వేంసూర్, భద్రాచలం, కల్లూరు ప్రాంతాల నుండి మంత్రి మిత్రులు భవాని శంకర్, కిలారి నాగేశ్వరరావు, వెల్ది జగన్ మోహన్, సంజీవ్ రెడ్డి తదితరులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ ఉమ్మడి రాజకీయ ప్రస్థానం మరియు పాత మిత్రుల యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.సుదీర్ఘ కాలం తర్వాత పాత మిత్రులను కలుసుకోవడం పట్ల మంత్రి తుమ్మల సంతోషం వ్యక్తం చేశారు. ఆయా నియోజకవర్గాల్లోని తాజా రాజకీయ పరిస్థితులు మరియు ప్రజా సమస్యలపై వారితో ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలోభవాని శంకర్,కిలారి నాగేశ్వరరావు,వెల్ది జగన్ మోహన్,సంజీవ్ రెడ్డి,కొయ్యల అచ్యుతరావు,పైడి వెంకటేశ్వరరావు, కాసాని నాగప్రసాద్ తదితరులు ఉన్నారు.

### తాగునీటి బోర్డు వేయించేందుకు ఒకటవ వార్డులో స్థల పరిశీలన



బోనకల్, ఏప్రిల్ 28 :: బోనకల్ గ్రామంలో ప్రజల నీటి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకుంటుంది. బోనకల్ గ్రామంలోని మొదటి వార్డులో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు బోర్‌వెల్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బానోతు కొండ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన కొండ వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరైన ప్రదేశంలో బోర్ వేయించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.స్థల పరిశీలన కార్యక్రమంలో ఎర్నెస్ట్ పాల్, గ్రామ పెద్దలు యార్లగడ్డ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలో నీటి కొరతను పూర్తిగా నివారించేందుకు బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకుంటున్న చొరవకు అభినందనలు తెలియజేశారు.

# వికారాబాద్‌లో ఆరోగ్య సంచలనం

**దవా చాయ్ వద్ద ఆర్గానిక్ ఫుడ్‌కు పెరుగుతున్న ఆదరణం. అందుబాటులో న్యూట్రిషన్ ఫుడ్స్ ఇమ్యూనిటీ బూస్టింగ్. మిల్లెట్,డ్రై ఫ్రూట్ మిక్స్**

నేటి శుభోదయ ఎప్రిల్ 28:వికారాబాద్ పట్టణంలో ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో సహజ పదార్థాలతో తయారయ్యే పానీయాలు, ఆహార పదార్థాలపై ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో "దవా చాయ్" ఇప్పుడు కేవలం ఒక టీ కేంద్రం మాత్రమే కాకుండా, ఆరోగ్యాన్ని కాపాడే ఆర్గానిక్ ఫుడ్ మరియు నేచురల్ ప్రొడక్ట్స్ అందించే విశ్వసనీయ కేంద్రంగా మారింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందిస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి.ఇటీవలి కాలంలో ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు, కల్తీ పదార్థాలు, కెమికల్ మిశ్రమాలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగా సహజ పదార్థాలతో తయారయ్యే ఆహారం వైపు ప్రజలు మళ్లుతున్నారు. "దవా చాయ్" ఈ అవసరాన్ని గుర్తించి, ఆరోగ్యాన్ని కాపాడే పానీయాలతో పాటు ఆర్గానిక్ ఫుడ్ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చింది. "దవా" అంటే ఔషధం అనే అర్థం ఉన్నందున, ఇక్కడ అందించే ప్రతి ఉత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించబడింది.దవా చాయ్‌లో ఇప్పుడు చిన్నారుల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన న్యూట్రిషన్ ఫుడ్స్, మెమరీ పవర్ పెంచే సహజ పదార్థాలు, ఇమ్యూనిటీ బూస్టింగ్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. స్కూల్ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కెమికల్స్ లేకుండా తయారుచేసిన మిలెట్స్, డ్రై ఫ్రూట్స్ మిక్స్, హెల్తీ స్నాక్స్ వంటి పదార్థాలు తల్లిదండ్రుల విశ్వాసాన్ని పొందుతున్నాయి. పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పోషకాహారం ఒకే చోట అందించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. యువత మరియు ఉద్యోగస్తుల కోసం శక్తిని పెంచే హెర్బల్ టీలు, నేచురల్ ఎనర్జీ డ్రింక్స్, షుగర్ ఫ్రీ హెల్త్ మిక్స్‌లు అందుబాటులో ఉన్నాయి. రోజంతా పనిలో బిజీగా ఉండే వారికి అలసటను తగ్గించి శక్తిని పెంచే సహజ పదార్థాలతో తయారైన ఉత్పత్తులు మంచి స్పందన పొందుతున్నాయి. జిమ్ వెళ్లే యువత, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టే వారు ప్రత్యేకంగా ఈ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధుల కోసం దవా చాయ్ అందిస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఆదరణ పొందుతున్నాయి. షుగర్, బీపీ, జాయింట్ పెయిన్ వంటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని తయారు చేసిన హెల్త్ మిక్స్‌లు, హెర్బల్ టీలు, ఆయుర్వేద పదార్థాలు వృద్ధులకు ఆరోగ్య రక్షణగా నిలుస్తున్నాయి. కెమికల్స్ లేకుండా సహజంగా తయారయ్యే ఈ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ప్రజలు విశ్వసిస్తున్నారు.ఇంట్లో వాడే రోజువారీ ఆహార పదార్థాలు కూడా ఇప్పుడు దవా చాయ్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఆర్గానిక్ తేనె, నెయ్యి, పప్పులు, ధాన్యాలు, మిల్లెట్స్, ఆయుర్వేద పొడులు వంటి ఉత్పత్తులు ఒకే చోట లభించడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా మారింది. కల్తీ లేని, సహజ పద్ధతిలో తయారైన ఉత్పత్తులు కావడంతో ప్రజలు విశ్వాసంతో కొనుగోలు చేస్తున్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సహజ జీవనశైలి అవసరమనే సందేశాన్ని దవా చాయ్ సమాజానికి చేరవేస్తోంది. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే మాటను కార్యరూపంలో చూపిస్తూ, ప్రజలను సహజ ఆహారపు అలవాట్ల వైపు మళ్లిస్తోంది. ఫలితంగా వికారాబాద్‌లో ఇప్పుడు ఆర్గానిక్ ఫుడ్, హెర్బల్ పానీయాలపై చర్చ మొదలై ఆరోగ్యంపై కొత్త అవగాహన ఏర్పడుతోంది. దవా చాయ్ అందిస్తున్న సేవలు ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచుతున్నాయి. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేందుకు ఇది ఒక మంచి ప్రారంభంగా భావిస్తున్న స్థానికులు, కుటుంబాలతో కలిసి ఈ ఆర్గానిక్ ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో దవా చాయ్ ముందుకు సాగుతోంది.వికారాబాద్ పట్టణంలో ఆరోగ్య సంస్కృతి పెరుగుతున్నదానికి దవా చాయ్ ఒక ప్రధాన కారణంగా నిలుస్తోంది. సహజ ఆహారం, సహజ జీవనం వైపు ప్రజలను ప్రోత్సహిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో దవా చాయ్ తన వంతు పాత్రను సమర్థంగా నిర్వర్తిస్తోంది.




# రాగితీగ చోరీకి పాల్పడుతున్న ముఠా అరెస్టు

## కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్



ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ :::విద్యుత్తు నియంత్రికలను ధ్వంసం చేసి రాగితీగ చోరీకి పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. వియం.బంజర పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి వెల్లడించిన వివరాల ప్రకారం... మంగళవారం ఉదయం వి.యం బంజర ఎస్సై వెంకటేష్ తన సిబ్బంది తో పెట్రోలింగ్ నిమిత్తం లంకసాగర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సత్తుపల్లి వైపు నుండి తిరువూరు వైపు రెండు మోటార్ సైకిళ్ల ఏపీ 20 కే 480, ఏపీ 37 ఏఎం 3067 పై నలుగురు వ్యక్తులు వారి మధ్యలో సూపర్ సంచి మూటలు పెట్టుకొని అనుమానస్పదంగా వస్తున్న వారిని అపి తనిఖీ చేయగా రాగి తీగల కట్టలు ఉన్నట్లు గుర్తించి అదుపులో తీసుకుని విచారించినట్లు తెలిపారు. నిందితుల నుండి 200 కేజీల రాగి తీగ,



రెండు వ్యవసాయ మోటర్లు, రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. విచారణలో ప్రధాన నిందితుడైన చల్లా దశరథ రాజ్ అలియాస్ దశరథుడు అనే వ్యక్తి గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోనూ పలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇండ్లలో దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపర్ వైర్ చోరీ కేసులలో 50కి పైగా కేసులలో నిందితుడని, పలుమార్లు పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ అతడు ప్రవర్తన మార్చుకోకుండా అలాగే దొంగతనాలు చేస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తుండటంతో గతంలో అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ లో పీడీ యాక్ట్ అమలు చేయడం జరిగిందని అన్నారు. పీడియాక్ట్ నుండి బయటకు వచ్చిన తర్వాత కూడా ప్రవర్తన మార్చుకోకుండా 2025 సంవత్సరంలో ఫిబ్రవరి నెల నుండి తన అనుచరులు అయిన అల్లం శివ, ముల్లగిరి రామకృష్ణ, ముదరబోయిన ఏడుకొండల తో కలిసి ఒక గ్యాంగ్ ను ఏర్పాటు చేసుకుని వీరు సాయంత్రం సమయంలో వెళ్లి పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను ఎంచుకొని రాత్రి అయిన తర్వాత మోటార్ సైకిల్ పై అక్కడికి వెళ్లి ట్రాన్స్ఫార్మర్లకు ఉన్న విద్యుత్ కనెక్షన్ ను తొలగించి తమ వద్ద ఉన్న పనిముట్లతో ట్రాన్స్ఫార్మర్ ఓపెన్ చేసి అందులో ఉన్న కాపర్ తీగలు తీసుకుని వెళ్లి అశ్వరావుపేట పట్టణంలో ఉన్న స్క్రాప్ షాప్ యజమానులైన నర్సుల గౌరీ, కాటిమంగారెడ్డి, పద్దం రవికుమార్, కొనకల్ల సత్యనారాయణ రావులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారని తెలిపారు. మొత్తంగా ఏడు పోలీస్ స్టేషన్ పరిధిలో (45) ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపరు వైరు, రెండు ఎలక్ట్రికల్ మోటర్లు దొంగతనం చేయడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో అశ్వరావుపేట స్కాప్ షాపుల వద్ద పోలీసుల నిఘ పెరగడంతో ఈరోజు కాపర్ వైర్లు తిరువూరులో ఏదైనా షాపులలో విక్రయించేందుకు కాపర్ వైర్ బస్తాలను మోటార్ సైకిల్ పై పెట్టుకుని తిరువూరు వస్తుండగా లంకా సాగర్ క్రాస్ రోడ్డు వద్ద పోలీసు వారు పట్టుకున్నారు. నిందితులు ఫిబ్రవరి నెల 2025 సంవత్సరం నుండి ఇప్పటివరకు వియం బంజర పోలీస్ స్టేషన్ పరిధిలో (04) ట్రాన్స్ఫార్మర్లు, సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో (8) ట్రాన్స్ఫార్మర్లు, వేంసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (8) ట్రాన్స్ఫార్మర్లు, 2 ఎలక్ట్రికల్ మోటర్లు, ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (21) ట్రాన్స్ఫార్మర్లు, ఏలూరు జిల్లా జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో (02) ట్రాన్స్ఫార్మర్లు, జంగారెడ్డిగూడెం పరిధిలో (01) ట్రాన్స్ఫార్మర్, కొయ్యలగూడెం పరిధిలో (01) ట్రాన్స్ఫారం, మొత్తంగా (07) పోలీస్ స్టేషన్ పరిధిలో (45) ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపరు వైరు, రెండు ఎలక్ట్రికల్ మోటర్లు దొంగతనం చేయడం జరిగింది. నిందితులు పంటల సమయంలో ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న కాపర్ వైర్ దొంగతనం చేస్తూ రైతులకు తీవ్ర సౌకర్యం కల్పించడంతో పాటు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీరిపై పిడి యాక్ట్ నమోదు చేయడానికి సిఫార్సు చేయబడుతుందని తెలిపారు.

- అరెస్ట్ అయిన నిందుతుల వివరాలు

చల్లా దశరథ రాజు అలియాస్ దశరథుడు 38 సం. అశ్వారావుపేట గ్రామం మండలం.

అల్లం శివ అలియాస్ రమేష్ 35 సం. నామవరం గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ముళ్ళగిరి రామకృష్ణ 38సం, దొంతికుంట గ్రామం, అశ్వారావుపేట మండలం.ముదరబోయిన ఏడుకొండలు 35 సం. దేవరపల్లి గ్రామం, తూర్పు గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు చెందిన వారు అని తెలిపారు




# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

- 3200 ఖాళీల భర్తీ లక్ష్యంగా మెగా జాబ్ మేళా
- 80కి పైగా కంపెనీల భాగస్వామ్యంతో భారీ ఉపాధి వేదిక
- జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సంబంధిత అధికారు లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే 4న నిర్వహించనున్న జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అందులో మెగా జాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు.జాబ్ మేళా ద్వారా మొత్తం 3200 ఖాళీలను భర్తీ చేయనున్నామని, సుమారు మూడు రెట్లు అంటే 10 వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించి, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన వేదికను ఎంపిక చేయాలని ఆదేశించారు.యువతను పెద్ద ఎత్తున సమీకరించేలా ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ చానెల్స్, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.మెగా జాబ్ మేళాలో 80కి పైగా కంపెనీలు పాల్గొననున్నందున, వేదిక ఎంపికకు ముందు పోలీసు శాఖతో సమన్వయం చేయాలని, ప్రతి జిల్లాఅధికారి తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వేదిక విశాలంగా ఉండి, వేచి ఉండే ప్రదేశం, కూర్చునే సదుపాయాలు, కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేసుకునే స్థలం ఉండాలని, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా ఉండాలని తెలిపారు. తాగునీరు, ఈవెంట్ కోఆర్డినేటర్లు, దిశా నిర్దేశక బోర్డులు, సైన్ బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మెగా జాబ్ మేళా వేదికలో హై స్పీడ్ ఇంటర్నెట్, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఐటీ మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సరిపడా పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, క్యూ ఆర్ కోడ్ ద్వారా కంపెనీల వివరాలు, ఖాళీల సంఖ్య, అర్హతలు వంటి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని తెలిపారు.టాస్క్ ద్వారా 80కి పైగా కంపెనీలు ఉదయం సమయానికే వేదికకు చేరుకునేలా చూడాలని, వారికి నగరంలో వసతి వంటి సదుపాయాలు సమకూర్చాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. అభ్యర్థుల నమోదు, ఇంటర్వ్యూ ల నిర్వహణ, కంపెనీల సమన్వయం, యువత సమీకరణ వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక తో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డివైఎస్ఓ సునీల్,ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ డబ్ల్యూ.జె. ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ ఈ. నకుల్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుమాధవ్, ఈడీఎం దుర్గ ప్రసాద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో పెరుగుతున్న కులాంతర వివాహాల నూతన వరవడి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రస్తుత సమాజంలో నేటి యువత కులాంతర వివాహాలపై ఆసక్తి మొగ్గు చూపుతున్నారు . అందుకు ప్రధానమైన కారణం కొన్ని కులాలలో మహిళల సంఖ్య తక్కువగా ఉండటం తో ఏ కులమైన పర్వాలేదని అమ్మాయి దొరికితే చాలని అదే అదృష్టంగా భావించి కులాంతర వివాహాలపై ఆసక్తిని కనపరుస్తున్నారు కులాంతర వివాహాలు ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులు అనుగుణంగా వివాహాలు అధికమవుతున్నాయి. ముఖ్యంగా సాఫ్ట్వేర్ రంగంలో ఉన్న యువతీ యువకులు ఆర్థిక భద్రతతో పాటు ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకొని యువతీ యువకులు ఏ కులస్థుడైన పరవాలేదని తమ ఉద్యోగ సమఉజ్జీలను ఎన్నుకుంటున్నారు. సమాజంలో వస్తున్న మార్పులు దృశ్య తల్లిదండ్రుల సైతం తమ పిల్లల్ని భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సౌలభ్యం ఉద్యోగ భద్రత మంచి నడవడిక గల ఏ కులస్తుడినైనా యువతీ యువకుల వివాహాలను అంగీకరించి అంగరంగ వైభవంగా వివాహాన్ని జరుపుతున్నారు. పిల్లల సైతం పెద్దవారి మనోభావాలకి అనుగుణంగా నడుచుకోవడం జరుగుతుంది. మరి కొందరు తల్లిదండ్రులు వెనక ఆస్తి అవసరం లేకున్నా ఉద్యోగ హోదాను బట్టి వచ్చే ఆదాయాన్ని బట్టి వివాహాలకు అంగీకరిస్తున్నారు. కొందరు యువతీ యువకులు ఉద్యోగాలు చేస్తూ ఒకరి భావాలు ఒకరు కలిసిన తర్వాత కొన్ని సంవత్సరాల తర్వాత వివాహాలు చేసుకుంటున్నారు. సాఫ్ట్వేర్ రంగంలోనే కాక అనేక ఉద్యోగ రంగాలలో వారి వారి వృత్తులను బట్టి ఉద్యోగాన్ని బట్టి పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి సమాజాన్ని ఎదిరించి నిలగల నిలబడగల మనో నిబ్బరాన్ని కలిగి ఉండి సమవుజ్జి లైన్ ఉద్యోగులను చిన్నగాని పెద్దాగాని వివాహాలు చేసుకుంటూ ఆనందమైన ఆనందమయమైన జీవితాన్ని గడుపుతున్నారు. కొందరు వివాహం లేటయినా తల్లిదండ్రులు ఒప్పందంతో అనుమతితో వేచి చూసి కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు.. అమ్మాయిల కొరత మూలం ఏ కులమైన అమ్మాయి నైనా ఆస్తిపాస్తులు లేకుండా ఎదురు ఖర్చులు అన్ని తామై అబ్బాయిలు అబ్బాయిలు తల్లిదండ్రులు దగ్గరుండి వివాహం జరుపుతున్నారు. మరికొందరైతే ఆస్తిపాత్రులే ఆస్తిపాస్తులు లేకున్నా ఉన్నత చదువులను ఉన్న ఏ కులమైన అమ్మాయి నైనా ప్రేమించి పెద్దల అంగీకారంతో అందరి ఆమోగ్య గ్యంతో వివాహాలు చేసుకుంటున్నారు. పెద్దల అంగీకారం లేకపోయినా యువతి యువకులు కులాంతర వివాహం చేసుకున్నప్పటికీ కొంతకాలం అనంతరం తల్లిదండ్రులు అర్థం చేసుకొని వారే వారిని ఆదరిస్తున్నారు. సమాజంలో మార్పు రావడానికి ఇది ఒక శుభసూచకంగా చెప్పవచ్చు ఏది ఏమైనప్పటికీ కులాల అంతరాలు తొలగిపోవడానికి ఈ కులాంతర వివాహాలు మార్గదర్శకంగా నిలుస్తాయని భావితరాలకు సూచనగా చెప్పవచ్చు నవ సమాజ నిర్మాణం కోసం ఈ కులాంతర వివాహాలు ఆదర్శప్రాయమని అభినందనీయమని చెప్పవచ్చు. సమాజంలో వస్తున్న నీకొద్ది మార్పులు రేపటి యువతనానికి యువతీ యువకులకు ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడానికి ఉపయోగంగా ఉంటుందని ఆశిద్దాం మరి.

# ఇందిరా మహిళ డెయిరీ విజయవంతం చేసేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేయాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంగళవారం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. దీనివల్ల మహిళా సంఘాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, కార్యక్రమం సమర్థవంతంగా నడుస్తుందని అన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40 వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి, రోజుకు 80 వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.విజయ డెయిరీ నమూనాను ప్రతిరూపంగా తీసుకుని, అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల మార్గదర్శకత్వాన్ని వినియోగించు కోవాలని సూచించారు. శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి నిర్ణయాన్ని లిఖిత పూర్వకంగా అమలు చేయాలని ఆదేశించారు.ఎంఎన్ఆర్ఈజీఏ నిధులను లబ్ధిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్ధిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.బీఎంయూ స్థాయిలో విజయ డెయిరీ సిబ్బంది నమూనాను అనుసరించి, అదే విధానాన్ని ఇందిరా మహిళా డెయిరీలో అమలు చేయాలని, మహిళలు వివిధ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, లబ్ధిదారుల కోసం నాన్-ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని, దశలవారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు అమలు విధానంపై వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రాజెక్టు విజయవంతం కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ, ట్రైబల్ వెల్ఫేర్, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఏపిఎం, సంబంధిత మండల ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పాండు గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ను కోరారు. జిల్లాలో ఈ సంవత్సరం 90వేల ఎకరాలకు పైగా జొన్న పంట సాగు అయిందని అన్నారు. జిల్లా లో గతం కంటే జొన్నల సాగు పెరిగిందని అన్నారు. రైతులు జొన్నల పంట అమ్ముకోవడం కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు శ్రీనివాస్,రైతు నాయకులు విఠల్, విష్ణు,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఓసీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట మండలం సూరారం గ్రామానికి చెందిన అదీన్ ఫర్జాన్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కృషితో రూ.85 వేల ఎల్‌ఓసీ మంజూరైంది.అదేవిధంగా సూరారం గ్రామానికి చెందిన మహమ్మద్ అయాన్ అతీఫ్ కూడా అనారోగ్యంతో అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆయన వైద్య ఖర్చుల కోసం రూ.75 వేల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ , మాణిక్ రావు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ చెక్కులను అందజేశారు.ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు.

# సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్‌ను ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు లతో కలిసి మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శ సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్‌ను ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు లతో కలిసి మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శ



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ఫేక్ పోస్టులు పెట్టిన వారిని వదిలేసి, ఆధారాలతో ఫిర్యాదు చేసిన క్రిశాంక్ ను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపే.ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులు, సిట్ లతో అణచివేసే కుట్ర జరుగుతోంది.కొంతమంది ఐపీఎస్ ఆఫీసర్లు బెంగళూరు ప్రైవేట్ హ్యాకర్లను కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చోబెట్టి మా ఫోన్లు, ఇళ్ల ముందున్న సీసీ కెమెరాలను హ్యాక్ చేస్తున్నారు.చట్ట విరుద్ధంగా పనిచేస్తున్న ఐపీఎస్ ఆఫీసర్లను.. రేపు రిటైర్ అయినా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు, విచారణ జరిపిస్తాం.రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తుంటే రేవంత్ రెడ్డి వంద కోట్లతో ప్యాలెస్ కట్టుకోవడంలో బిజీగా ఉన్నారు.సన్నవడ్లకు బోనస్ ఇస్తారో లేదో సీఎం తేల్చాలి.. ఐదారు కిలోల తరుగు తీస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌తో పాటు మరో ఏడుగురు పార్టీ కార్యకర్తలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పరామర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీసుల తీరుపై మండిపడ్డారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్....

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు, సిట్లు, కమిషన్లు వేస్తూ అణచివేసే కుట్ర చేస్తోంది.రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యం కల్పిస్తామని చెప్పి నేడు నియంతలా వ్యవహరిస్తున్నారు.కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వంపై ఫేక్ పోస్టులు పెడుతున్న వారి గురించి పోలీసులకు ఆధారాలతో సహా ఫోన్ అప్పగించి క్రిశాంక్ ఫిర్యాదు చేశారు. కానీ తప్పు చేసిన వారిని వదిలేసి, కంప్లైంట్ ఇచ్చిన క్రిశాంక్ నే అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గం. దొంగలను వదిలేసి ఫిర్యాదుదారులను జైల్లో పెడతారా ముఖ్యమంత్రి, హోం మంత్రి రెండు బాధ్యతలూ మీరే పెట్టుకుని ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా రేవంత్ రెడ్డి. ఇదేనా మీ ప్రజాస్వామ్యం క్రిశాంక్ పై నాన్ బెయిలబుల్ కేసులు ఎలా పెడతారని సాక్షాత్తూ మెజిస్ట్రేట్ పోలీసులను ప్రశ్నించారంటేనే మీ కక్షసాధింపు ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.అంగన్వాడీ ఫోన్ల కుంభకోణం, టెన్త్ పేపర్ లీక్, హెచ్‌సీయూ గచ్చిబౌలి భూములు, సోమ్ డిస్టిలరీస్ వ్యవహారం, మిస్ వరల్డ్ పోటీల్లో మిస్ ఇంగ్లాండ్ వివాదం.. ఇలా ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపినందుకే ఆయనపై వరుసగా కేసులు పెట్టారు. భారత పౌరులకు ప్రశ్నించే హక్కు లేదాలగచర్లలో గిరిజనుల పైనా, మెదక్, సంగారెడ్డిలో మా నాయకుల పైనా అక్రమ కేసులు బనాయించారు. రేవంత్ రెడ్డి ఇలా కేసులు పెట్టి మళ్లీ గెలుస్తాననుకుంటే అది హిట్లర్ ను మించిన మూర్ఖత్వమే. జూబ్లీహిల్స్ ప్యాలెస్ లో కూర్చుని నేనే రాజు, నేనే మంత్రి అనుకుంటున్నావు. మీ అరాచకాలను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను తెచ్చి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చోబెట్టారు. ప్రతిరోజూ బీఆర్ఎస్ నేతల ఫోన్లను, మా ఇళ్ల ముందున్న సీసీ కెమెరాలను చట్టవ్యతిరేకంగా హ్యాక్ చేస్తున్నారు.మా ఫోన్లు ట్యాప్ చేస్తున్న ఐపీఎస్ అధికారులకు ఇదే మా హెచ్చరిక. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి. మేము అధికారంలోకి వచ్చాక రిటైర్ అయినా సరే మిమ్మల్ని ఎక్కడున్నా వదిలిపెట్టం. కచ్చితంగా విచారణ జరిపిస్తాం.చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న ఐపీఎస్ అధికారులకు తగిన మూల్యం తప్పదు. అప్పుడు మిమ్మల్ని రేవంత్ రెడ్డి కూడా కాపాడలేడు. మీ సొంత డబ్బుతో అడ్వకేట్లను పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. కాబట్టి చట్టానికి లోబడి పనిచేయండి.క్రిశాంక్ ను జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి వికృత ఆనందం పొందుతున్నాడు. మీ పార్టీ కార్యాలయంలో జరిగే అవినీతి, అక్రమాల వ్యవహారాలన్నీ రికార్డు అవుతున్నాయి. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ, చేతలు తక్కువ.జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదన్నట్టు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో వంద కోట్లతో కొత్త ప్యాలెస్ కట్టుకుంటున్నావు. నీ పాలనలో సగం కాలం పూర్తయింది, మిగిలిన సగం కాలమైనా ప్రజలకు ఏదైనా మేలు చేసే ప్రయత్నం చెయ్.రైతులు 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల దగ్గర పడిగాపులు కాస్తుంటే శనగలు, సన్ ఫ్లవర్ కొనే నాథుడే లేడు. మీ మంత్రులు నిద్రపోతున్నారా? మీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది ఎకరాకు కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే కొంటామని మక్కలకు కొత్త షరతులు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారు. 13 లక్షల ఎకరాల్లో పంట వస్తే కనీసం సగం కూడా కొనలేని దుస్థితిలో మీరున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. వడ్లకు ఐదారు కిలోల తరుగు తీస్తున్నారు. తరుగు పెడితే తోలు తీస్తానన్న రేవంత్ రెడ్డి ఇప్పుడెవరి తోలు తీస్తాడో చెప్పాలి. మిల్లుల ముందు లారీలు నాలుగైదు రోజులుగా ఆగిపోతున్నాయి. యాసంగి సన్నవడ్లకు బోనస్ ఇస్తావా ఇవ్వవా స్పష్టం చెయ్. ఇవ్వలేకపోతే తప్పుకో లేదా జరిగింది చెప్పుకో అంతేకానీ ఏ సంగతీ చెప్పకుండా రైతులను మోసం చేయొద్దు. ఎండలో రైతులు మాడిపోతుంటే పట్టించుకునే తెలివి లేదా రైతుల కష్టాలు మీకు పట్టవా ఇప్పటికైనా అక్రమ కేసులు బంద్ చేసి, ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు గురించి ఆలోచించు. ప్రజలు మెచ్చే పాలన అందించు. క్రిశాంక్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి మళ్లీ పీటీ వారెంట్లు వేసి ఇబ్బంది పెట్టాలని చూస్తే మాత్రం చూస్తూ ఊరుకోం

# రుద్రంపూర్ లో ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలి

ఎంపీడీవో సుభాషిణికి వినతి పత్రం అందజేసిన యాకయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 28,( నేటి శుభోదయ),విశ్వమాత మదర్ తెరిసా సేవా సంస్థ సభ్యుల వారి ఆధ్వర్యంలో రుద్రంపూర్ లో గల అన్ని రాజకీయ పార్టీల ముఖ్యులు, మసీదు కమిటీ, చర్చి కమిటీ , ఆలయ కమిటీ, తాపీ సంఘము, ఆటో సంఘము వ్యాపార వర్గాల ప్రజలు సీనియర్ సిటిజన్స్ , మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఇల్లు ఇల్లు తిరిగి 200 సంతకాలు సేకరణ చేసి రుద్రంపూర్ లో ప్రత్యేకమైన గ్రామసభ నిర్వహించాలి రుద్రంపూర్ లో ప్రత్యేకమైన గ్రామసభ నిర్వహించాలి సంబంధిత ఎంపిడిఓ కి రుద్రంపూర్లో ప్రత్యేకమైన గ్రామ సభ జరుపలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది రుద్రంపూర్ గ్రామ పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు కూడా ప్రభుత్వానికి సంబంధించిన ఇందిరమ్మ ఇల్లు గాని, డబుల్ బెడ్ రూమ్ లు గాని , ఎలాంటివి కూడా నోచుకున్న పాపాన పోలేదని ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదని ఇక్కడి ప్రజలందరూ వాపోతున్నారని మేమందరం సింగరేణి దయ వల్ల సింగరేణి ప్రాంతంలో నివసిస్తున్నామని ముందు ముందు సింగరేణి వారు ఈ ప్రాంతమును ఖాళీ చేసినట్లయితే రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిస్థితి ఏమిటని మేము అందరం ఎక్కడికి వెళ్లాలని సంబంధిత ఎంపీడీవో కి రుద్రంపూర్ గౌతంపూర్ ధనుబాద్ మూడు గ్రామ పంచాతిలకు కలిపి మెగా ప్రత్యేకమైన గ్రామ సభ నిర్వచించాలనికోరడం జరిగింది ఈ యొక్క గ్రామ సభకుస్థానిక ఎమ్మెల్యే ని చుంచుపల్లి ఎం ఆర్ ఓ ని, డి పి ఓ ని, స్థానిక 2టౌన్ పోలీస్ శాఖను సింగరేణి జీ ఎం ని, రాజకీయ నాయకులను, యూనియన్ నాయకులను, ప్రజాప్రతినిధులను, గుడి, మజీదు ,చర్చి కమిటీల ను, కులసంఘాలను , వృత్తి సంఘాలను, ఆటో యూనియన్, తాపీ యూనియన్ , మహిళ సంఘాలు, స్వచంద సంగా లను వ్యాపార సంఘాల ను , గ్రామ సభకు ఆహ్వానిచ్చి గ్రామసభలో ప్రజానీకం వారి బాదలను అధికారులకు వినవించుకునే వెసులుబాటు కల్పించామని అందరికి ఆమోదయోగ్యమైన తీర్మానం చేయించాలని తద్ ధ్వరా ప్రజలకు మేలు కలిగే విధంగా చూడాలని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమములో సేవా ప్రెసిడెంట్ గూడెల్లి యాకయ్య బోట్ల ప్రభాకర్ చింతల రాములు యాదగిరి పాలుగోన్నారు

# (రాగి అంబలి)పంపిణీ చేసిన పోశమోని మల్లేష్ యాదవ్

-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి

-మానవసేవ యే మాధవసేవ అంటూ రైతు బిడ్డ పోశమోని మల్లేష్ యాదవ్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి




నేటి శుభోదయం:తలకొండవల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర వెల్జాల్ గ్రామ రైతు పోశమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పోశమోని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి కార్యక్రమం ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, ఏం భాస్కర్,రవి,శంకర్ యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ లో ఘోర రోడ్డు ప్రమాదం..రెండు కార్లు ఢీ





నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా,తలకొండపల్లి మండలం, వెల్జాల్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు కార్లు ఢీ కొనడంతో ఇద్దరు దుర్మరణం చెందారు.ఆరుగురు గాయపడ్డారు.ఈ విషాదకర సంఘటన తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ ప్రధాన రహదారిపై జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. తలకొండపల్లి నుండి వెల్జాల్ వెళ్తున్న షిఫ్ట్ కారు వెల్జాల్ గ్రామ శివారులో హైదరాబాద్ వెళ్తున్న మరో కారు రొండు కార్లు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.షిఫ్ట్ కార్ లో ఉన్న శారదమ్మా (58),చనిపోవడం జరిగింది.పెద్ద శ్రీను (45)చనిపోవడం జరిగింది. కార్లో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయాలయ్యాయి.మరో కార్లు ఉన్న ఇద్దరికీ మురళీధర్ శర్మ (42) దత్తుశర్మ (29)తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు.గమనించిన స్థానికులు పోలీసులకు సమారమిచ్చి క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మే డే వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఎస్.కె. సాబీర్ పాషా జిల్లా కార్యదర్శి.

పెట్టుబడిదారీ దోపిడీపై కార్మిక వర్గం సాధించిన చారిత్రాత్మక విజయం మే డే.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28,( నేటి శుభోదయ),ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో వీధుల్లో కార్మికులు చిందించిన రక్తతర్పణం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది శ్రామికులకు స్ఫూర్తిదాయకం. ఈ మే డేను జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని పార్టీ జిల్లా సమితి నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పట్టణ కార్యదర్శులు జిల్లా సమితి సభ్యులు ఈ క్రింది కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించడమైనది :నిర్వహించాల్సిన కార్యక్రమాలు జెండావిష్కరణలు అన్ని మండల, పట్టణ కేంద్రాలు, కార్మిక క్షేత్రాలు, కార్మికవాడలు,బస్తీలు గ్రామాల్లో ఎర్రజెండాను ఎగురవేయాలి.మే డే ర్యాలీలు: కార్మిక వర్గ ఐక్యతను చాటేలా భారీ ఎత్తున ప్రదర్శనలు (ర్యాలీలు)నిర్వహించాలి. సదస్సులు: ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కార్మిక చట్టాల సవరణలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై మేధావుల తో సదస్సులు ఏర్పాటు చేయాలివ్యాప్తి ప్రతి గడపకూ మే డే సందేశాన్ని తీసుకెళ్లాలి. ముఖ్యంగా పరిశ్రమలు,ఫ్యాక్టరీలు వ్యవసాయ క్షేత్రాల్లో కార్మికుల ను భాగస్వామ్యం చేయాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలనుఎండగడుతూ ఎర్రజెండా నీడన శ్రామిక లోకాన్ని ఏకం చేయడం మనందరి కర్తవ్యం.కావున, పార్టీ శ్రేణులందరూ చురుగ్గా పాల్గొని,ఈ మే డే ఉత్సవాలనువిజయవంతం చేయాలని కోరుతు విప్లవ వందనాలతో,ఎస్.కె. సాబీర్ పాషా జిల్లా కార్యదర్శి, సిపిఐ జిల్లా సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు తెలియజేసినారు.

# పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాలు

రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. మాణిక్యమ్మ గూడా గ్రామ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో కిషోర బాలికలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఒకేసారి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసి బాలికల హక్కులు, భద్రతపై చైతన్యం కల్పించారు బాల్య వివాహాల నివారణ, బాలికల విద్య, మహిళలపై హింస నివారణ వంటి కీలక అంశాలపై వివరణాత్మకంగా చర్చించారు. 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు వివాహాలు జరపకూడదని, ప్రతి ఆడపిల్ల తప్పనిసరిగా చదువు కొనసాగించాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడం సమాజ బాధ్యతగా భావించాలని, మహిళలపై ఎలాంటి హింస జరిగినా ఎదుర్కొనే ధైర్యం పెంపొందించుకోవాలని అవగాహన కల్పించారు.అలాగే కిశోర బాలికల అభివృద్ధి కోసం 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలతో ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంఘాల ద్వారా బాలికలకు నాయకత్వ లక్షణాలు, స్వీయ రక్షణ, ఆరోగ్య అవగాహన వంటి అంశాల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. టీనేజ్ వయస్సులో గర్భధారణకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల అనుమతి లేకుండా వివాహాలు చేసుకోవద్దని స్పష్టంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు విభాగ ప్రతినిధులు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మండల సమాఖ్య సభ్యులు, సీసీలు, కిశోర బాలికలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ కిరణ్మయి ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ ) శ్రీలత . మాణిక్యామ్మగూడ సర్పంచ్.. రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మ కృష్ణ బాలికల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించి, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



# రైతు సంక్షేమమే బీజేపీ ధ్యేయం
## నాచారం గ్రామ సర్పంచ్ సారిక - యాదగిరి



వర్గల్, 28 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ:రైతు సంక్షేమమే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ లక్ష్యమని, వ్యవసాయ రంగానికి ప్రధాని నరేంద్ర మోదీ పెద్దపీట వేస్తున్నారని నాచారం గ్రామ సర్పంచ్ సారిక యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని, కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చే ముందు రైతులు నిర్దేశించిన తేమ శాతం ఉండేలా జాగ్రత్త వహించాలని, కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ పూర్తయిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగామొల్ల విజయ-మోహన్ హాజరయ్యారు.కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పైన వెంకటేష్, ఏఈఓ భారతి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల సీనియర్ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి- ఖమ్మంలో ప్రదర్శన
### - సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. భారత దేశంలో మోడీ పాలనలో కార్మిక హక్కులు హరించబడు తున్నాయని హక్కుల పరిరక్షణకు పోరాటమే మార్గమన్నారు. సిపిఐ నగర సమితి సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ మునుపెన్నడు లేని రీతిలో కార్మిక వర్గంపై దాడి జరుగు తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసి నాలుగు లేబర్ కోడ్లుగా విభజించిందన్నారు. కార్మికులకు నష్టం కలిగిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై కార్మికులు ఉద్యమించాలన్నారు. మేడే స్ఫూర్తితో పోరాటాలు సాగించాలని తెలిపారు. మేడే కేవలం వేడుక మాత్రమే కాదని కార్మికుల పోరాట స్ఫూర్తికి, హక్కుల సాధనకు ప్రతీక అని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో కార్మిక చైతన్యాన్ని చాటిచెప్పేలా మేడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మేడే సందర్భంగా మే ఒకటిన శుక్రవారం ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ వద్ద సభజరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. మేడే వేడుకల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి ఎస్ కే జానిమియా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతాదేవి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, తాటి వెంకటేశ్వర్లు, సిహెచ్ సీతామలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, మోహన్రావు, జాకీర్, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు అవస్థలు
### = పట్టించుకోని అధికారులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో గత నెల రోజుల నుండి మిషన్ భగీరథ వాటర్ సమస్యలు తీవ్రంగా మొదలయ్యాయి.. ఒక్కరోజు వాటర్ వదిలితే నాలుగు లేదా ఐదు రోజుల వరకు వాటర్ రావడం లేదు అని ప్రజలు వాపోతున్నారు.. అసలు కారణాలు మిషన్ భగీరథ వాటర్ ఎందుకు రావడం లేదని విషయంపై అధికారులు స్పష్టంగా చెప్పకపోవడంతో.. ప్రజలు నీళ్ల సమస్యతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా.. వాటర్ ఎందుకు రావడం లేదో స్పష్టమైన సమాచారం ప్రజలకు అందజేయవలసిన అవసరం అధికారులకు ఉందని తెలియజేస్తూ గ్రామంలో వాటర్ సమస్య లేకుండా చూడాలని అధికారులకు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది

# వడ్ల కొనుగోలు కేంద్రం
## ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి



గజ్వేల్ 28 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఐకెపి (×ఖా) సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, సీసీ కృష్ణ లీల, కార్యదర్శి మమతా, మరియు సులోచన, రాజు, కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, జాలిగామ రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



మంథని, ఏప్రిల్-28, నేటి శుభోదయ:మంథని మండలం గుమ్మనూర్ రెండవ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ కళావతి ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ ప్రజలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే ఆకట్టుకున్నాయి. అంగన్వాడి కేంద్రంలో ప్రీ-స్కూల్ విద్యను పూర్తిచేసుకున్న చిన్నారులకు గుర్తింపుగా కార్యక్రమం నిర్వహించి, వారికి ప్రోత్సాహం కల్పించారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం అవసరంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన ఆహారం, పోషకాహార ప్రాముఖ్యత, తల్లి-శిశు ఆరోగ్యం కోసం పాటించాల్సిన సూచనలను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామ మహిళల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాళ్లు సుంకరి మాధవి, బందెల సునిత, ఆశవర్కర్ బందెల హేమలత, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
### : ఆర్టీసీ కార్మికులు.



గజ్వేల్, 28 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, గుర్తింపు సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, అలాగే 11 శాతం పీఆర్సీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్ర పటాలకు ఆర్టీసీ కార్మికులతో కలిసి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే పార్టీ అని ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరికలు నెరవేరుస్తూ వారికి తగిన ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, సారిక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఎండల తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### మెడికల్ ఆఫీసర్ నాగమణి



నారాయణఖేడ్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో మంగళవారం మెడికల్ ఆఫీసర్ బి నాగమణిమాట్లాడుతూ... ప్రస్తుత వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనులకు వెళ్లే కార్మికులు తలపై రుమాలు, గమ్ఛా లేదా చున్నీ కప్పుకొని వెళ్లాలని, వీలైనంత త్వరగా పనులు ముగించుకొని ఉదయం 11 గంటలలోపు ఇంటికి చేరుకోవాలని కోరారు. పనిచేసే సమయంలో అధిక చెమటలు పట్టడం, తల తిరగడం, జ్వరం వచ్చినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే విశ్రాంతి తీసుకొని తడి బట్టతో శరీరాన్ని చల్లబరచుకోవాలని తెలిపారు. వేసవి సెలవుల సందర్భంగా పిల్లలను అవసరం లేకుండా ఎండలోకి పంపవద్దని, బయటకు వెళ్లాల్సి వస్తే తలపై రుమాలు లేదా టోపీ పెట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామాల్లో ఆశా వర్కర్ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంటూ, రోజుకు కనీసం ఐదు లీటర్ల వరకు నీరు తీసుకోవడం మంచిదని చెప్పారు. ఎండల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని మెడికల్ ఆఫీసర్ బి నాగమణి కోరారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
### : వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్




వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 28 నేటి శుభోదయ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు గంజాయి తరలింపును పూర్తిగా కట్టడి చేయాలని సిపి (పోలీస్ కమిషనర్) సన్ ప్రీత్ సింగ్ అధికారులకు కఠిన ఆదేశాలను జారీ చేశారు. మంగళవారం వరంగల్ సిపి కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్ష ఆయన మాట్లాడుతూ..సమాజంలో శాశ్వతంగా డ్రగ్స్‌ను నిర్మూలిం చేందుకు, యువత డ్రగ్స్ వైపు దృష్టి బారిన పడకుండా చూడాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు నిఘా పెంచడం చాలా ముఖ్యమైన చర్య అని సూచించారు.పోలీసు కమిషనరేట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని సిపి (పోలీస్ కమిషనర్) అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విచారణ వేగవంతం చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమైన ఆదేశాల వివరాలు: నిషేధిత ఉత్పత్తుల కట్టడి: గుట్కా, పాన్ మసాలా మరియు నికోటిన్ కలిగిన ఇతర పదార్థాల తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా మరియు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా: పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించే ముఠాలపై నిఘా పెంచాలని, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. గంజాయి నిరోధకం: గంజాయి సాగు, నిల్వ మరియు విక్రయాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపి ఆదేశించారు. ప్రత్యేక తనిఖీలు: కమిషనరేట్ పరిధిలోని అనుమానాస్పద ప్రాంతాలు, రవాణా మార్గాలలో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించాలని పోలీసులకు సూచించారు. ప్రజా సహకారం: చట్టవిరుద్ధమైన కార్యకలాపాల గురించి ప్రజలు 100 నంబర్‌కు డయల్ చేసి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు ఎస్పీలు, సీఐ ఎస్ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఆసుపత్రి లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణఖేడ్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా, జోగిపేటలోని
## ట్రాన్సిట్ హోంను సందర్శించిన జిల్లా ఎస్పీ

**విదేశీయులు తమ దేశాలకు తిరిగి వెళ్లే వరకు**
**ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. ట్రాన్సిట్ హోం అధికారులకు,**
**సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్**



సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 28 నేటి శుభోదయప్రతినిధి: సంగారెడ్డి జిల్లా, జోగిపేట సబ్ జైల్లో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ హోం (విదేశీయుల కేంద్రం)ను జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, పాస్‌పోర్ట్ గడువు ముగిసిన వారు, ఇతర కారణాలతో ఇక్కడ ఉంచబడిన విదేశీయులను తమ దేశాలకు తిరిగి పంపించే వరకు ట్రాన్సిట్ హోంలో భద్రతతో ఉంచుతున్నామని తెలిపారు. ప్రస్తుతం 12 మంది విదేశీయులు ట్రాన్సిట్ హోంలో ఉన్నారని, వారి భద్రత దృష్ట్యా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు.విదేశీయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, నిబంధనలకు అనుగుణంగా వారిని చూసుకోవాలని ట్రాన్సిట్ హోం అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ పాండు, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో
## భాగంగా షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

**రంజోల్ పాలిటెక్నిక్ కాలేజ్, మాచ్నూర్ కేంద్రీయ విద్యాలయ, కాశీపూర్ మైనారిటీ గురుకుల పాఠశాలలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు**




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి: ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం ఈ రోజు (28.04.2026) సంగారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో రంజోల్ పాలిటెక్నిక్ కాలేజ్, మాచ్నూర్ కేంద్రీయ విద్యాలయం, కాశీపూర్ మైనారిటీ గురుకుల పాఠశాలలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలు అనే అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ పూలభాయ్ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, షీ టీమ్ బృందాలు నిరంతరం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పితృస్వామ్య వ్యవస్థ, లింగ వివక్ష, పని ప్రదేశంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు, సైబర్ నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్లు 100, 112, 1930, 1098 మరియు సంగారెడ్డి షీ టీమ్ నంబర్ 8712656772 గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ పూలభాయ్, సిబ్బంది కలిసి మహిళల భద్రత, బాలల రక్షణపై ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.




# వేడుకగా సదాశివపేట ప్రభుత్వ
## డిగ్రీ కళాశాల 42వ వార్షికోత్సవం. ముఖ్యఅతిథిగా

**చైర్ పర్సన్ శ్రీమతి అంజమ్మ సత్యనారాయణ.**
**వైస్ చైర్ పర్సన్ శ్రీమతి రేణుకా చిరంజీవి**




సదాశివపేట ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలను కళాశాల ప్రాంగణంలో వేడుకగానిర్వహించడం జరిగింది.ఈవేడుకలలో భాగంగా మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి బంగ్లా భారతి,కళాశాల వార్షిక నివేదికను చదివి వినిపించడం జరిగింది. అలాగే వివిధ కోర్సులలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ను అతిథుల చేతులమీదుగా ప్రధానం చేయడం జరిగింది. కళాశాల పూర్వ విద్యార్థులచే నూతనంగా నిర్మించిన వేదికను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సదాశివపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ శ్రీమతి అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాలకు వసతుల కల్పనకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కళాశాల విద్యార్థులకు స్కాలర్షిప్ లను మంజూరు చేసిన మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ శ్రీమతి రేణుకా చిరంజీవి, శ్రీ జి.రామిరెడ్డి సి డి సి చైర్మన్,7వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి అనితవిష్ణువర్ధన్ రెడ్డి , కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పతంజలి,అలుమ్ని కన్వీనర్ మహేష్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.యన్ . సిద్దులు ,శకుంతల, సరవయ్య ,సావిద్య , మంజుల ,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి
## ఉప్పల వెంకటేష్,అంతారం సర్పంచ్ ఆర్థిక సహాయం



నేటిశుభోదయ: కలకొండపల్లి: తల్లకొండపల్లి మండలం అంతారం గ్రామంలో ఎర్రోళ్ల పెద్ద ఎల్లయ్య చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆ కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. గ్రామ సర్పంచి బైరపాగా జంగమ్మ బాలస్వామి తన వంతు 3000 రూపాయలు మృతుని కుటుంబనికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సౌడమోని చంద్రయ్య,బుడ్డ వెంకటయ్య, జవాజి మహేష్, వార్డ్ మెంబర్ బోరీగా కుమారు, ఎర్రోళ్ల చంద్రయ్య, బోరిగా శివలింగం, డీలర్ గొడుగు యాదగిరి, బైరపాగా శివుడు, కేశిగారి యుగేందర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# వెల్టూరు గ్రామంలోమెడికల్ క్యాంప్



సదాశివపేట ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి :వెల్టూర్ గ్రామపాఠశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ మరియు మొక్కలు నాటడం కార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న పీ.మధుకర్ స్వామి ( డిసిపి)ప్రిన్సిపాల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ అంబర్పేట్ మేడ్చల్ పోలీస్ అకాడమీ,మరియు బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయం, విద్యార్థుల ఆధ్వర్యంలో వెల్టూరు గ్రామంలో కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు మరియు మాజీ సర్పంచ్ వెల్టూర్ గ్రామ పెద్దలు మరియు యువకులు ఆధ్వర్యంలో జరిగింది.



## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆందోల్ గ్రామంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, మామిడిపల్లి అగ్రీకల్చర్ కాలేజీ లలో ఎ.హెచ్.టి.యు సంగారెడ్డి బృందం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మహిళా మరియు బాలల రక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి: ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం, ఈ రోజు (28.04.2026) సంగారెడ్డి జిల్లా, ఆందోల్ గ్రామంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, మామిడిపల్లి అగ్రికల్చర్ కాలేజీ లలో అంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ ఇన్‌చార్జ్ సీహెచ్ ప్రసాద్ రావు ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా, కార్మికుల అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, ఈవ్ టీజింగ్, అవయవాల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక దాడులు, సైబర్ స్టాకింగ్, సైబర్ బులీయింగ్, సైబర్ మోసాలు వంటి అంశాలపై వివరించడం జరిగింది. అదేవిధంగా అత్యవసర సేవల కోసం పోలీస్ ఎమర్జెన్సీ నంబర్లు 100, 112, మహిళల హెల్ప్‌లైన్ 1091 / 181 / 1098, చైల్డ్ హెల్ప్‌లైన్, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యం ఏహెచ్‌టీయూ ఎస్ఐ యం.డి లాల్ అహ్మెద్, మాణిక్ రెడ్డి, సిబ్బంది, సుమారు 300 మందిపైగా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మేడే సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

**కార్మికులకు పని ఒత్తిడి తగ్గించేందుకు ఆటల పోటీలు మానసిక ప్రశాంతతను ఇస్తాయి..సిద్దాపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ ఎన్ యు ప్రారంభించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్..**



సదాశివపేట ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి :పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న వివిధ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం వారికి మానసిక ప్రశాంతత కోసం ఈ యొక్క క్రీడా పోటీలు ఉపయోగపడతాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు ఈరోజు సదాశివపేట ప్రాంతంలో ఉన్న కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులతో సిద్ధాపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం మేడే దినాన్ని ఒక దీక్ష దినంగా జరుపుకుంటున్న తరుణంలో కార్మికులలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగు తీయడం కోసం ఈరోజు ఈ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు ఈ పోటీలకు విశేష ఆదరణ లభిస్తుంది అన్నారు. కార్మికులు పరిశ్రమంలో పనిచేయడమే కాకుండా అనేకమంది కార్మికుల్లో టాలెంట్ను వెలికితీయడానికి ఈ పోటీలు ఉపయోగపడుతున్నాయి అన్నారు మేడే ఎనిమిది గంటల పని విధానం కోసం జరిగిన పోరాటం అన్నారు పాలకులు ఈ పనిగంటలు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. కార్మికులకు గుర్తింపు లేకుండా యజమాన్యాలు ప్రవర్తిస్తున్నాయి. కార్మికుల యొక్క శ్రమ ద్వారానే ఉత్పత్తి వస్తుందని అన్నారు దేశంలో సంపద సృష్టికి శ్రమే కీలక అని ఆయన అన్నారు శ్రమ లేనిది ఉత్పత్తి ఈ సమాజంలో లేదు అని శ్రమను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన కోరారు ఈరోజు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఏంఆర్ఎఫ్ అంకెలపల్లి పరిశ్రమ, జూవవి జూవఅమ్థితీ పరిశ్రమ, మున్సిపల్ యూనియన్ ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మికులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సదాశివపేట సిఐటి క్లస్టర్ నాయకులు నీల మల్లేశం శ్రీనివాస్ వేణుగోపాల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**





సంగారెడ్డి , ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి :జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ పాండు, సెన్సెస్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి, సిపిఓ తో కలిసి కలెక్టర్ మీడియా తో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీయ గణన ఈ నెల 26 నుండి ప్రారంభమైందని,మే 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (ాజు×ణ) జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యూమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.డిజిటల్ స్వీయ గణన గురించి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను చైతన్య పరచాలని కలెక్టర్ కోరారు.

# జూన్‌లో ఇంటర్నేషనల్ మెడికల్ టూరిజం ఈవెంట్

**వివిధ దేశాల ప్రతినిధులకు ఆహ్వానం.ప్రభుత్వ,ప్రైవేటుహాస్పిటళ్లను సందర్శించనున్న ప్రతినిధులు**



హైదరాబాద్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రపంచ వైద్య పర్యాటక కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జూన్‌లో ఇంటర్నేషనల్ మెడికల్ టూరిజం ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ఈవెంట్ నిర్వాహణ కోసం పర్యాటకశాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆరోగ్య, పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యానారాయణ, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ, డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఆరోగ్యశాఖ, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మెడికల్ టూరిజం అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలు, కలిగే ప్రయోజనాలపై సమావేశంలో చర్చించారు. హైదరాబాద్‌ను ప్రపంచ వైద్య పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సూచనలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇకపై ప్రతి సంవత్సరం హైదరాబాద్‌లో కనీసం ఒక మెడికల్ టూరిజం ఈవెంట్‌ను నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారని, ఇందుకు అనుగుణంగా ఈ ఏడాది జూన్‌లో మొదటి ఈవెంట్ నిర్వాహణకు ఏర్పాట్లు చేయాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఈవెంట్‌లో దేశ, విదేశీ వైద్య, ఫార్మా రంగ ప్రముఖులను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. మెడికల్ టూరిజంలో ఉన్న ప్రైవేటు సంస్థలను సైతం ఈవెంట్‌లో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఆఫ్రికా, ఏసియా, మిడిల్ ఈస్ట్ తదితర కంట్రీస్ నుంచి ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌తో పాటు.. నిమ్స్, టిమ్స్, ఉస్మానియా, గాంధీ వంటి ప్రభుత్వ హాస్పిటళ్ల సందర్శనకు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న 3 టిమ్స్ హాస్పిటల్స్‌లో ఇంటర్నేషనల్ పేషెంట్ సర్వీసెస్ విభాగాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఒక్కో హాస్పిటల్‌లో 50 బెడ్లతో ఇంటర్నేషనల్ పేషెంట్స్ వార్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే పేషెంట్లతో ప్రభుత్వ హాస్పిటళ్లకు ఆదాయం సమకూరుతుందని, తద్వారా హాస్పిటళ్ల నిర్వాహణ మెరుగుపడి స్థానిక ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు.



### మే 12న నర్సింగ్ ఆఫీసర్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్స్

ప్రభుత్వ హాస్పిటళ్లలో 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు, ఇటీవలే ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఈ ఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ ఆఫీసర్లకు మే 12వ తేదీన ఇంటర్నేషన్ నర్సెస్ డే సందర్భంగా నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

### 20 రోజుల్లో పూర్తి అవనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

ప్రభుత్వ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీల్లో జరుగుతున్న పోస్టుల భర్తీపై సమావేశంలో చర్చించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్‌లో భర్తీ చేస్తున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో భర్తీ చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు.. అలాగే, ఫార్మసిస్ట్ పోస్టులు, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ ప్రక్రియపై మంత్రి ఆరా తీశారు. వచ్చే నెల 15వ తేదీ నాటికి అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేసి, ఫలితాలు విడుదల చేస్తామని అధికారులు మంత్రికి తెలిపారు. ఫార్మసిస్ట్, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలో నెలకొన్న లీగల్ చిక్కులను పరిష్కరించి, భర్తీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రెండేళ్లలో సుమారు 12,650 పోస్టులను భర్తీ చేశామని, మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా పూర్తయితే.. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయని మంత్రి పేర్కొన్నారు.


# మాయమాటలతో మభ్యపెట్టి 33.5 గ్రాముల బంగారం అపహరణ

**నిందితుడి అరెస్ట్.. బంగారు చైన్, నాలుగు బంగారు ఉంగరాలు స్వాధీనం.. కేసు వివరాలను వెల్లడించిన షాద్ నగర్ పోలీస్ అధికారులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ వదినది ఏప్రిల్ 28 : బస్టాండ్ ను.. బస్సులలో తోటి తోటి ప్రయాణికులు ఈ మాయలోడి టార్గెట్.. ఆర్టీసీ బస్టాండ్ అడ్డగా చేసుకుని ఓ వ్యక్తి మాయ మాటలలోకి తీసుకెళ్లి బంగారు ఆభరణాలను అపహరించుకు వెళ్లాడు. ఈ సంఘటన ఈ నెల 18వ తేదీన షాద్ నగర్ లో చోటుచేసుకుంది. మాటలతో పరిచయం చేసుకుంటూ పక్కవారిని మభ్యపెట్టి సొమ్ములను దోచుకుంటున్న నిందితుడిని షాద్ నగర్ పోలీసులు చాకచక్యంగా కేసు ను ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దానితోపాటు నిందితుడు నుంచి ఒక బంగారు చైన్ నాలుగు చీకి వేలు ఉంగరాలను స్వాధీనం పరుచుకున్నారు.

### పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..



ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన లింగారం నరేష్ అనే వ్యక్తి తన ఆ ం ో ౧ ్ య ం బాలేనందువలన హైదరాబాద్ కు వెళ్లడానికి షాద్ నగర్ బస్టాండ్ కు చేరుకున్నాడు. ఇంతలోనే షాద్ నగర్ బస్టాండ్ లో అడ్డగా చేసుకుని తన పనులు కాని చేస్తున్న మాయలోడు బాధితుడికి తారసపడ్డాడు. తాను ఏమి పని చేస్తుంది.. చెప్పుకుంటూ పరిచయం చేసుకుంటూ బాధితుడి పని గురించి అడిగాడు.

### అనంతరం మా ఆఫీస్ లో మంచి జాబ్ ఆఫర్ ఉంది

. మీకు ఇష్టమైతే రండి వివరంగా చెప్తాను అని నమ్మబలికాడు. దానితోపాటు నా రూమ్ పక్కనే ఉండి అక్కడ మాట్లాడుకుందామని మాయ చేశాడు. అనంతరం బాధితుడు నరేష్ తో ఆ వ్యక్తి మభ్య పెట్టే మాటలను చెప్పాడు. అంతలోని వాష్ రూమ్ కి వెళ్ళాలని బాధితుడు నరేష్ అనడంతో తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలను ఇక్కడ పెట్టి వెళ్లిన నేను చూసుకుంటాను అని అన్నాడు. బంగారంతో లోపలికి పోతే బాగుండదు. ఇక్కడే నేనున్నాను కదా నా రూమ్ ఇక్కడే కదా అని నమ్మించాడు. అనంతరం నరేష్ వాష్ రూమ్ కు వెళ్ళగానే ఆ నిందితుడు 33.5 గ్రాముల బంగారు చైన్, ఉంగరాలు అపహరించుకు వెళ్లాడు.అనంతరం బయటకు వచ్చిన నరేష్ కు ఆ వ్యక్తి కనిపించకలేదు.. అదే దా తన బంగారు ఆభరణాలు చోరీకురా అని గ్రహించి పోలీస్ స్టేషన్ లో ఈ నెల 18 న స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు నరేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు పలుకోణాలలో దర్యాప్తును చేపట్టారు.

### బాధితుడు ఫిర్యాదు మేరకు నిందితుడు బిక్షపతి అరెస్ట్

ఈ కేసు ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న షాద్నగర్ పోలీసులు 27వ తేదీన ( ఈ రోజు ) షాద్ నగర్ డీసీపీ సిహెచ్ శిరీష,ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం నేతృత్వంలో ఐడి పార్టీ కానిస్టేబుల్ ఆధునిక టెక్నాలజీతో నిందితుడు బిక్షపతి ని అరెస్టు చేశారు.

### మాయమాటలకు పడవద్దు

ముఖ్యంగా మాయమాటలు చెబుతూ అది ఇప్పిస్తాం అది చేస్తాం.. నమ్మబలికి ఉన్నదంతా దోచుకొని వెళ్లే సంఘటనలు కొన్ని జరుగుతున్నాయని అలాంటి మాయమాటలు చెప్పే వ్యక్తి మాటలను నమ్మకండి అని షాద్ నగర్ పోలీసులు సూచించారు. అలాగే బస్టాండ్ లలో అడ్డంగా చేసుకొని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ విధంగా పాల్పడుతున్నారని... అపరిచితుల వ్యక్తులను.. వారి మాటలను నమ్మవద్దని పోలీసు అధికారులు సూచించారు.క్రైమ్ టీం కానిస్టేబుల్ రవీందర్ మోహన్ కరుణాకర్ జాకీర్ రాజు, సంతోష్ ఈ కేసును చేయించడంలో కీలకంగా వ్యవహరించాలని పోలీసు అధికారులు వారిని అభినందించారు.


## సంగారెడ్డి జిల్లా, జోగిపేటలోని ట్రాన్సిట్ హోంను సందర్శించిన జిల్లా ఎస్పీ




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:విదేశీయులు తమ దేశాలకు తిరిగి వెళ్లే వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. ట్రాన్సిట్ హోం అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ సంగారెడ్డి జిల్లా, జోగిపేట సబ్ జైల్లో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ హోం (విదేశీయుల కేంద్రం)ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పాస్‌పోర్ట్ గడువు ముగిసిన వారు, ఇతర కారణాలతో ఇక్కడ ఉంచబడిన విదేశీయులను తమ దేశాలకు తిరిగి పంపించే వరకు ట్రాన్సిట్ హోంలో భద్రతతో ఉంచుతున్నామని తెలిపారు. ప్రస్తుతం 12 మంది విదేశీయులు ట్రాన్సిట్ హోంలో ఉన్నారని, వారి భద్రత దృష్ట్యా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు.విదేశీయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, నిబంధనలకు అనుగుణంగా వారిని చూసుకోవాలని ట్రాన్సిట్ హోం అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ పాండు, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డి, ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.




# నేటితో కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల కమిటీలు రద్దు

**మే 5 లోపు నూతన మండల, గ్రామ కమిటీల పూర్తిస్థాయి నియామకం**

**రికమండేషన్లు పనిచేయవు - పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు**

**కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యత**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 28: నేటితో షాద్ నగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ, పట్టణ స్థాయి, మండల స్థాయి కమిటీలన్నీ రద్దయినట్లు తెలంగాణ ఫిషరీస్ చైర్మన్, సంఘటన్ సుజన్ అభియాన్ కమిటీ షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మెట్టు సాయికుమార్ విల్లడించారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంఘటన సుజన్ అభియాన్ కమిటీ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు.

మే 2 నుండి 5వ తేదీ లోపు షాద్ నగర్ నియోజకవర్గంలోని గ్రామ మండల స్థాయి కమిటీలను పూరిస్థాయిలో ఎన్నుకోవడం జరుగుతుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఆఫీసులో పనిచేసిన వారికి మంచిది గుర్తింపు ఉంటుందని , కష్టపడ్డ వారికి పదవులు దక్కుతాయన్నారు. గ్రామ మండల స్థాయి కమిటీల ఎంపికలో ఎలాంటి రికమండేషన్లు నడవవన్నారు.

షాద్ నగర్ డివిజన్ లోనీ బ్లాక్ ఏ లో ఉన్న షాద్ నగర్ మున్సిపాలిటీ తో పాటు ఫరూక్నగర్, కొందుర్గు, చౌదర్ గూడెం, అదేవిధంగా బ్లాక్ బీ లో ఉన్న కొత్తూరు మున్సిపాలిటీ తో పాటుగా కొత్తూరు మండలం, నందిగామ మండలం, కేశంపేట మండలాలకు మే 5 లోపు పార్టీ కమిటీ ల నియామకం పూర్తి అవుతుంది అన్నారు. మండల కమిటీ అనంతరం జిల్లా కమిటీల ఏర్పాటు ఉంటుందన్నారు.

గతంలో ఎప్పుడూ లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ కింది స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటుచేసి ముందుకు పోతుంది అన్నారు. తరుణ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు పార్టీ కార్యకర్తలను సిద్ధం చేయడమే ఈ కమిటీల లక్ష్యం అన్నారు. మండల అధ్యక్ష పదవి కోసం కనీసం పార్టీకి ఐదు సంవత్సరాలు సేవలందించిన వారిని ప్రామాణికంగా తీసుకుంటామన్నారు.

అదేవిధంగా ప్రతి మండల కమిటీలో మహిళలకు పదో నిలిచే విధంగా ముందుకు పోతున్నామన్నారు.

ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్ , మాజీ బ్లాక్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, చదువుకోడం మండల పార్టీ మాజీ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు వీర్లపల్లి మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో
## భాగంగా షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

**రంజోల్ పాలిటెక్నిక్ కాలేజ్, మాచ్నూర్ కేంద్రీయ విద్యాలయ, కాశీపూర్ మైనారిటీ గురుకుల పాఠశాలలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల**

నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం మంగళవారం రోజున సంగారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో రంజోల్ పాలిటెక్నిక్ కాలేజ్, మాచ్నూర్ కేంద్రీయ విద్యాలయం, కాశీపూర్ మైనారిటీ గురుకుల పాఠశాలలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలు అనే అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ పూలభాయ్ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, షీ టీమ్ బృందాలు నిరంతరం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పితృస్వామ్య వ్యవస్థ, లింగ వివక్ష, పని ప్రదేశంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు, సైబర్ నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్లు 100, 112, 1930, 1098 మరియు సంగారెడ్డి షీ టీమ్ నంబర్ 8712656772 గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ పూలభాయ్, సిబ్బంది కలిసి మహిళల భద్రత, బాలల రక్షణపై ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.

## టీనేజ్ వయస్సు.. జాగ్రత్తగా ఉంటే ఉషస్సు

**చిన్నారులు, టీనేజి పిల్లలకు చైల్డ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం..**

**పిల్లల భద్రత తల్లిదండ్రులకు ముఖ్యం: మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం**

**పోస్టర్ విడుదల చేసిన ప్రజాప్రతినిధులు అధికారులు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 28: చిన్నతనం నుంచి టీనేజ్ వరకు పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన, సమాజం పైన కూడా ఉందని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైల్డ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీనేజీలో గర్భధారణ వల్ల కలిగే ఇబ్బందులు, ఎల్లోప్మెంట్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్వ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. టీనేజ్ వయసులో బాలబాలికలు అతి జాగ్రత్తగా మసులుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నివారణపై చైతన్యాన్ని తెస్తూ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఎంపీడీవో బన్సీలాల్, కమిషనర్ సునీత రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది సూపర్వైజర్ విజయలక్ష్మి, సంధ్యారాణి, వెంకటమ్మ, షీ టీం సిబ్బంది సురేష్, విజయ్, కౌన్సిలర్లు శ్రావణి, మురళీ మనోహర్ అప్పి, పెంటయ్య, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, అనిత, చందులాల్, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సైనిక సంక్షేమ శాఖ నూతనంగా నియమించిన డైరెక్టర్ బ్రిగేడియర్ యన్.ఆర్.బాబు.



రంగారెడ్డి,ఏప్రిల్ 28(నేటి శుభోదయ):తెలంగాణ సైనిక సంక్షేమ శాఖ నూతనంగా నియమించబడిన డైరెక్టర్ బ్రిగేడియర్ యన్.ఆర్.బాబు,మాజీ సైనికుల సమస్యల గురించి మొదటిసారిగా ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రితో బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో వారి చాంబర్ లో కలిసి చర్చించటం జరిగింది.ముఖ్యంగా మాజీ సైనికులకు అత్యధిక ఎంప్లాయిమెంట్ కల్పన కొరకు మాజీసైనిక కార్పొరేషన్ తెలంగాణాలో ఏర్పాటు చేయాలని దానివలన మాజీ సైనికులకు ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని,ఇతర ప్రయోజనాలు కూడా ఉంటాయాని వివరించటం జరిగింది.అదే విధంగా ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగే రాజ్య సైనిక బోర్డు మీటింగ్ జరపాలని గత అనేక సంవత్సరాల నుండి ఈ మీటింగ్ జరగట్లేదని దానివల్ల మాజీ సైనికులకు,వారిపైన ఆదార పడినవారికి ఇతర డిపార్ట్మెంట్ వారితో జరగాల్సిన అనేక పనులలో జాప్యం జరుగుతుందని కావున రాజ్య సైనిక్ బోర్డు మీటింగ్ త్వరలోనే జరపాలని కోరడం జరిగిందన్నారు.దానికి ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి గారు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోతానని తప్పక త్వరలోనే మీటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.అదేవిదంగా సైనిక సంక్షేమ శాఖ లోని అధికారుల కాళీలను భర్తీ చేయాలని కోరిన్నారు.మాజీ సైనికులకు టీజీపీఎస్సీ పరీక్షలలో కట్ ఆఫ్ మార్కులు 40 నుండి 30 శాతానికి తగ్గించాలని దాని వల్ల మాజీ సైనికులకు ఎంతో ఉపయోగం ఉంటుందని వారి దృష్టికి తేవడం జరిగింది.ఇంకా అనేక సమస్యలగురించి ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నింటికీ సానుకూలంగా స్పందించి నదుకు వారికి ధన్యవాదములు తెలిపినారు.ఈ మీటింగ్ లో రంగారెడ్డి జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరి కూడా పాల్గొన్నారు.


## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక
## మండల స్థాయి సమావేశంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ముఖ్య అతిథి హాజరైన ఏఎంసీ చైర్మన్ యం సుధాకర్**



మునిపల్లి ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి :మునిపల్లి మండలం లోని ఇబ్రహీంపూర్ గ్రామంలో 99 రోజుల పాటు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ముఖ్య అతిథి హాజరైన ఏఎంసీ చైర్మన్ యం సుధాకర్ రెడ్డి, రైతులకు పంటల అవగాహన కల్పించారు, కార్యక్రమంలో పాల్గొన్న డి ఏ ఓ శివ ప్రసాద్, రమాదేవి శాస్త్రవేత్త, ఏవో, ఏ ఈ ఓ లు ఇబ్రహీంపూర్ గ్రామ సర్పంచ్ ల్యాగాల అశోక్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, రైతులు మరియు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాగలింగేశ్వర స్వామి ఆలయ 8వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానము 8వ (అష్టమ) వార్షికోత్సవం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజల కార్యక్రమంలో పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ,కార్పొరేటర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ,భక్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజలతో గౌడ కులదైవమైన
## కాటమయ్య గుడి మైసమ్మ గుడి ధ్వంసం

**చింతపట్ల గౌడ సంఘం నాయకులు సభ్యులు**

**గుర్తుతెలియని వ్యక్తులు ఈ దుర్మార్గానికి పాల్పడ్డారు**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 28:యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కాటమయ్య గుడిని క్షుద్ర పూజలతో ధ్వంసం చేశారు. గౌడ సంఘానికి సంబంధించిన ముఖ్య నాయకులు విరాటి వెంకటయ్య మాట్లాడుతూ,ఇలాంటి అగత్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.మాయ మంత్రలతో చేతబడిలతో దేవిని వంచించాలని అటువంటి ఆలోచన ఉన్న వ్యక్తులు బాగుపడినట్లు చరిత్రలో లేదు అని గౌడ సంఘం సభ్యులందరూ కూడా ఆగ్రాన్ని వ్యక్తం చేశారు. మా కుల దైవాన్ని ఈ పద్ధతిలో కూలగొట్టిన వ్యక్తిని వెంటనే పట్టుకుని శిక్షించాలని యాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గౌడ సంఘం నాయకులు యువ నాయకులు సిద్ధగోని బుచ్చయ్య, సిద్దగోని యాదయ్య, అంజయ్య, శ్రీరాములు, సత్తయ్య, దేవయ్య, కొండల్, కాటంరాజు,నాగరాజు, మహేష్, పరమేష్, కిషోర్, బన్నీ, కులదైవాన్ని కూల్చాలని చూడకూడదు అన్నారు.కాటమయ్య గుడిని ధ్వంసం చేసిన వారికి ఆ దేవుడే తగిన శిక్ష వేస్తాడని వాళ్లు మనస్థాపానికి గురై బాధను వ్యక్తం చేశారు.



## మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు కాంగ్రెస్ లో చేరిక



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 28 నేటి శుభోదయ: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ వేత్త,మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు బిఆర్ఎస్ ను వీడి హస్తం గూటికి చేరారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం పిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ హరిజన గిరిజన అట్టడుగు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి,వర్ధన్నపేటలో కేఆర్ నాగరాజు చేస్తున్న శాశ్వత అభివృద్ధిని చూసి నిమ్న జాతుల అభివృద్ధి కొరకు పాటుపడాలని నిర్ణయం తీసకొని కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నో ఏళ్లుగా మాజీమంత్రి దయాకరరావు అడుగు జాడల్లో నడిచినప్పటికీ, చేదోడు వాదోడుగా పని చేసినప్పటికీ ఆయనకు కనికరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, చీటుకూరి అశోక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## బాలికల భద్రత... సామాజిక బాధ్యత.

**-పిల్లల భద్రతపై దృష్టి... వెల్జాల్ రైతు వేదిక లో చైల్డ్ సేఫ్టీ వీక్**

**-సర్పంచ్ వానరాసి రాములమ్మ**




నేటిశుభోదయ:తలకొండపల్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా వెల్జాల్ లో చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్స్ నస్రీన్ బేగం,భూషణమ్మ ,ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ సీసీ శ్రీశైలం,పల్లెదవఖాన డాక్టర్ సంధ్య గ్రామ పంచాయతీ సెక్రెటరీ శరత్,హాజరయ్యారు.ఈ సందర్భంగా సుప్రవైజర్ తిరుమల మాట్లాడుతూ....పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు తెలిపారు. చిన్నారులపై జరిగే అనర్థాలను ముందుగానే నివారించడానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చిన్నారుల రక్షణ కోసం ప్రతి ఇంట్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు...ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో తరచూ నిర్వహించడం ద్వారా పిల్లలపై జరిగే అఘాయిత్యాలను తగ్గించవచ్చని తెలిపారు.అంగన్వాడి టీచర్లు నస్రీన్ బేగం భూషణమ్మ మాట్లాడుతూ.. చైల్డ్ సేఫ్టీ వీక్ సందర్భంగా వివిధ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, పోస్టర్ ప్రచారాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.పల్లెదవఖాన డాక్టర్ సంధ్య మాట్లాడుతూ... కిశోర బాలికల భద్రత, ఆరోగ్యం,భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ముఖ్యంగా టీనేజ్ దశలో ఎదురయ్యే సవాళ్లను గుర్తించి, వాటిని ఎలా సమర్ధంగా ఎదుర్కోవాలో వివరించారు.టీనేజ్ గర్భధారణ వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలు, భవిష్యత్తుపై పడే ప్రభావం గురించి స్పష్టంగా తెలియజేశారు. భావోద్వేగాలకు లోనవకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని బాలికలకు సూచించారు.మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు టీనేజ్ వయసులో సాధారణమేనని, అయితే వాటిని ఒంటరిగా భరించకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలతో పంచుకోవడం ద్వారా పరిష్కారం కనుగొనవచ్చని తెలిపారు. చదువు మానేయడం భవిష్యత్తును దెబ్బతీస్తుందని, ఏ పరిస్థితుల్లోనూ విద్యను కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఇక సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ,సి.సి.శ్రీశైలం మాట్లాడుతూ అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. “మీ శరీరం మీదే మీ హక్కు”అనే భావనను బలంగా నూరిపోస్తూ,ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే ప్రతిఘటించి,పెద్దలకు తెలియజేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంతో బాలికల్లో ధైర్యం,ఆత్మవిశ్వాసం సమాజంలో సురక్షిత వాతావరణం ఏర్పడాలంటే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. కిశోర బాలికలకు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రతిజ్ఞ చేపట్టారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జి, శ్రీరాములు, వి .శేఖర్ బి ఆర్ ఎస్ యువ నాయకుడు వానరాసి వెంకటేష్ ,అంగన్వాడీ టీచర్లు విజయ,హంసకల , ఆశ వర్కర్లు సరస్వతి కవిత మాధవి, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణకు చట్టబద్ధ చర్యలు చేపట్టాలి
## న్యాల్కల్ తహసీల్దార్ ప్రభుకు వినతి



నారాయణఖేడ్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి :గో సేవా--గో రక్షణ ఉద్యమ ప్రతినిధులు జహీరాబాద్ నియోజకవర్గంన్యాల్కల్ తహసీల్దార్ ప్రభుకు వినతిపత్రం సమర్పించారు. దేశీయ గో వంశ పరిరక్షణ, గో హత్య నివారణ, గో సేవా కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు కల్పించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.భారతీయ సనాతన సంప్రదాయంలో గోవుకు ఉన్న ప్రత్యేక స్థానం దృష్ట్యా గో సంరక్షణకు చట్టబద్ధ రక్షణ అవసరమని ఉద్యమ నాయకులు పేర్కొన్నారు. గో హత్య పూర్తిస్థాయిలో నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, గో సేవకు ప్రత్యేక శాఖ, గో పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.దేశీయ గోవుల సంరక్షణ, పంచగవ్య ఉత్పత్తుల ప్రోత్సాహం, గో ఆధారిత జీవన విధానానికి ప్రభుత్వ ప్రోత్సాహం కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో గో సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రభు వినతిపత్రాన్ని స్వీకరించి సంబంధిత అధికారులకు నివేదిస్తామని తెలిపినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో న్యాల్కల్ ప్రబంధ్ అధ్యక్షులు శ్రీ రామ్ చందర్ పవర్, దేవాలయ శాఖ కార్యదర్శి అశోక్ కుమార్, యువ నాయకులు కమ్మరి రాజు, గార్లపల్లి సాయికుమార్, గొల్ల శ్రీశైలం, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి షాబాద్ మండల కన్వీనర్‌గా
## సిద్ధాపూర్ నవీన్ కుమార్ నియామకం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవితమ్మ ఆశీస్సులతో.. తెలంగాణ రాష్ట్ర సేన టిఆర్ఎస్ పార్టీ ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా షాబాద్ మండలం లో మరో ముందడుగు పడింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి , రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షుడు జనాబ్ మహమ్మద్ ముస్తఫా మరియు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు శివశంకర్ల ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని, షాబాద్ మండల కన్వీనర్‌గా సిద్ధాపూర్ నవీన్ కుమార్ ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ కప్పాటి పాండురంగా రెడ్డి,మహమ్మద్ ముస్తఫా సంయుక్తంగా మాట్లాడుతూ..”అస్తిత్వానికి ఆనవాలు.. పోరాటానికి ప్రతిరూపం తెలంగాణ రాష్ట్ర సేన(టిఆర్ఎస్) అని కవితమ్మ నాయకత్వంలో టిఆర్ఎస్ ను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరువ చేయడమే మా లక్ష్యం అని వారు అన్నారు. షాబాద్ మండలంలో టిఆర్ఎస్ బలోపేతానికి సిద్ధాపూరం నరేష్ చురుగ్గా పనిచేస్తారని, యువతను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతారని ఆశిస్తున్నాం అని వారు అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నూతన పార్టీని ఏర్పాటు చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట సేన ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నూతన కన్వీనర్ పై ఉంది.”అని వారు పేర్కొన్నారు అనంతరం నూతనంగా నియమితులైన సిద్ధాపురం నవీన్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కవితమ్మ కి, జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి కి మరియు మహమ్మద్ ముస్తఫా కి శివశంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షాబాద్ మండలంలో నూతనంగా రాజకీయంగా ఏర్పాటు కాబడ్డ తెలంగాణ రాష్ట్ర సేన జెండాను రెపరెపలాడిస్తానని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణకు సహకారం ఇవ్వాలని కేంద్ర మత్స్య
## శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ను కోరిన మంత్రి వాకిటి శ్రీహరి



రాజేంద్ర నగర్,ఏప్రిల్ 29(నేటి శుభోదయ):రాజేంద్ర నగర్ లోని ఎన్ఎఫ్ డిబి కార్యాలయంలో కేంద్ర పశుసంవర్ధక పాడి పారిశ్రామికాభివృద్ధి మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తో ప్రత్యేక భేటీ అయిన రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పారిశ్రామికాభివృద్ధి,మత్స్య,యువజన సర్వీసులు,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,మత్స్య శాఖ డైరెక్టర్ నిఖిల,పశు సంవర్ధక శాఖ అధికారి లక్ష్మీ నారాయణ తదితరులు పశు సంవర్ధక,పాడి,మత్స్య శాఖల్లో తెలంగాణ అమలు చేస్తున్న పథకాలను కేంద్రమంత్రికి వివరించిన మంత్రి వాకిటి శ్రీహరి.కేంద్రం నుంచి తెలంగాణకు సహకారం ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి శ్రీహరి.ఈ సందర్భంగా కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ను శాలువా,పూల బోకే,మెమోటెంతో ఘనంగా సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి మంత్రి వాకిటి శ్రీహరి కామెంట్స్... కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశాం అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పశు సంవర్ధక,పాడి పారిశ్రామికాభివృద్ధి,మత్స్య శాఖల్లో అమలవుతున్న పథకాలు,వాటి ఫలితాల గురించి వివరించాం రాష్ట్రానికి కేంద్రం నుంచి కావలసిన సహకారం,ఆక్వా కల్చర్,లైఫ్ సైన్సెస్ లో ఇన్సూరెన్స్,మోపెడ్ కేటాయింపుల్లో న్యాయం వంటి పలు అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.రాష్ట్రాల సమాహారమే కేంద్రం కనుక నిధులను రాష్ట్రాలకు సమానంగా పంచాలి.గోదావరి,కృష్ణా నదుల మధ్య ఉన్న 46 వేల పెద్ద చెరువులు,26 వేల చిన్న చెరువులు,100 రిజర్వాయర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది.గత ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చే నిధులను తీసుకు రావడంలో విఫల మయింది.రాజేంద్ర నగర్ లో ఉన్న ఎన్ఎఫ్ డిబిను తరలించమని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు మంత్రి వాకిటి శ్రీహరి.రాజేంద్ర నగర్ లో ఉన్న ఎన్ఎఫ్ డిబి తరలింపుపై వస్తున్న ప్రచారంపై కేంద్రమంతి రాజీవ్ రంజన్ దృష్టికి మంత్రి వాకిటి శ్రీహరి తీసుకుపోయారు.ఎన్ ఎఫ్ డిబిని తరలించే ఆలోచన లేదని కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు.రాజేంద్ర నగర్ లోనే ఎన్ ఎఫ్ డిబి యధావిధిగా కొనసాగుతుందని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ కి సేవాదళ్ వెన్నెముక లాంటిది

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:.... నాంపల్లి లో జరిగిన కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణా శిబిరం లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో “సమర్థ శిక్షణ శిబిరం” ఘనంగా నిర్వహించారు.పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు.ఈ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ విధివిధానాలు, క్రమశిక్షణ మరియు సేవా దృక్పథంపై ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు పార్టీ సంస్థాగత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ శిక్షణా శిబిరం లో చర్చించడం సంతోషకరం అన్నారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముక వంటిదని, కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో నాయకత్వ లక్షణాలను ఎలా పెంపొందించుకోవాలనే అంశంపై ఈ శిబిరం లో వక్తలు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులతో పాటు, పలువురు సీనియర్ నాయకులు మరియు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వందలాది మంది సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామం కోసం కార్మికుడిలా పని చేస్తా

**సర్పంచ్ దేవేందర్ నాయక్**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో.. సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. మహేశ్వరం నుండి మైలార్ బై తండ వరకు చెట్లు ఉండటం వలన.. ఈదురు గాలులు రావడంతో.. రోడ్లపైకి వచ్చినయ్ అన్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే స్వయంగా తానే నేను సైతం కార్మికుడు లా పనిచేస్తానని రోడ్డుపై ఉన్న చెట్లను తొలగించడం జరిగింది గ్రామస్తులు అందరూ అభినందించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తో పాటు వార్డు మెంబర్ పద్మ దేవా శ్రీనివాస్ కె సేవియా తదితరులు పాల్గొనడం జరిగింది....

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను విజయవంతం చేయండి

**నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేవరకు పోరాటం ఆగదు:ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.**




రాజేంద్రనగర్,ఏప్రిల్ 28(నేటి శుభోదయ):నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపుతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు.మంగళవారం శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో నర్రగిరి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి మేడే పోస్టరు విడుదల చేశారు.ఈ సందర్భంగా పర్వతాలు.మాట్లాడుతూ..నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడూలను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలని కార్మిక వర్గానికి చంద్రయ్య పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారని వారందరి తరఫున ఏఐటీయూసీ పోరాడాలని ఆయన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అన్ని రంగాల కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆయన వాపోయారు.కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను నాలుగు లేబర్ కోడుల రద్దు చేసే పోరాట కేంద్రంగా కార్మిక వర్గం మేడేను నిర్వహించాలని తెలిపారు.కరపత్రం.విడుదల చేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి,మండల నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్,రాజేందర్ గౌడ్.శ్రీను,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని లో వైన్ షాపుల దందా

**- నిద్ర మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ యంత్రాంగం - గ్రామాల వారీగా పంచుకున్న వైనం - బెల్ట్ షాపులకు అధిక ధరలకు సరఫరా**



ఖమ్మం, నేటి శుభోదయ ::: చింతకాని మండలం లో వైన్ షాపుల దందా జోరుగా సాగుతోంది. ఈ జోరుకి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరిస్తోంది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే పట్టించుకోక పోగా ఎదురు దాడి చేయడం షరా మామూలే ఆ శాఖ అధికారులకు మరి. నిత్యం అనేక ఫిర్యాదులు వస్తున్న ఆ శాఖ యంత్రాంగం నిద్ర మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు గ్రామాల వారీగా పంచుకున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. మరోవైపు బెల్ట్ దుకాణాల్లో అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఆ శాఖ అధికారుల తప్పుడు నిర్ణయం కారణంగా ప్రభుత్వ ఆదాయానికి తీవ్రమైన గండి పడుతుంది. ఇది ఇలా ఉండగా అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. వైన్ షాపుల దందా గ్రామాల్లో ఉండే బెల్ట్ షాపులకు అధిక ధరలకు సరఫరా చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. చింతకాని మండలంలో నీ ఉన్న వైన్ షాపులు వారు బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారు. లీజుకు తీసుకొని వేరే వారితో వైన్ షాపులలో కూర్చొని తాగడానికి మందు బాబులకు స్థలం లేదు అని ఆరోపించారు. వీరు చెప్పిందే వేదం పక్కన ఉన్న షెడ్లను వీరే కొనుగోలు చేసి వేరే వారిని వీరు అనుచరులను కూర్చోబెట్టి రకరకాల ఫుడ్స్ తో సొమ్ము చేసుకొంటారు. వీటికి పర్మిషన్ ఉండవు. ఎక్సైజ్ శాఖ వారు ఇకనైనా మేలుకొని చర్యలు తీసుకోవాలని మందు బాబులు కోరుతున్నారు.

## సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు కలెక్టర్ పిలుపు**


నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పథకంలో పారదర్శకతను పెంపొందించేందుకు "సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ సిస్టమ్"ను అమలు చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.ఈ విధానం ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ దశలను వారే స్వయంగా మొబైల్ ఫోన్ ద్వారా ఫోటోలు తీసి,ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించబడిందని తెలిపారు.మంగళవారం ఐ.డీ.ఓ.సీలో ఎంపీడీఓలు,తహసిల్దార్లు,హౌసింగ్ ఏ.ఈలతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ విధానం గురించి కలెక్టర్ ప్రస్తావిస్తూ,క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఈ విధానంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ విధానంలో ఇందిరమ్మ లబ్ధిదారులు పునాది దశ,గోడల నిర్మాణం,పైకప్పు,పూర్తి స్థాయిలో నిర్మాణం వంటి నాలుగు దశలలోనూ ఫోటోలను వారే స్వయంగా తీసి ఇందిరమ్మ ఇల్లు పోర్టల్ లో అప్‌లోడ్ చేసే వెసులుబాటు కల్పించారని అన్నారు.ఇవి సంబంధిత అధికారులకు నేరుగా చేరి,నిర్మాణ పనుల పురోగతిని వేగంగా పరిశీలించేందుకు ఉపకరిస్తుందని,సంబంధిత పంచాయతీ కార్యదర్శి,వార్డు అధికారి,హౌసింగ్ అధికారి వచ్చే వరకు వేచి చూడాల్సిన అవసరం లేకుండా లబ్దిదారులే సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ సిస్టమ్ ద్వారా అప్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.దీనివల్ల లబ్ధిదారులకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిభారం ఉండదని,నిర్మాణ దశల ధృవీకరణ వేగవంతం అవుతుందని,నిధుల విడుదలలో అనవసర జాప్యం నివారించబడుతుందని కలెక్టర్ సూచించారు.అన్నింటికి మించి ఈ పథకం అమలులో పారదర్శకత పెంపొందించబడుతుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని లబ్దిదారులు సెల్ఫ్ స్టేజ్ క్యాప్చర్ సిస్టమ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఐ ఐ.హెచ్ టి.కళాశాలలో 2026-2027 అడ్మిషన్లపై అవగాహన సదస్సు



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 28 నేటి శుభోదయ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ కొత్త వాడ లోని పద్మ శాలి వెల్ఫేర్ టెస్ట్ భవన్లో మంగళవారం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైండ్లూమ్ టెక్నాలజీ ఐ ఐ హెచ్ టి కళాశాలలో మూడవ సంవత్సర అడ్మిషన్ల కొరకు అవగాహన సదస్సు చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైదరాబాద్ ఐఐఎస్టీ టెక్స్టైల్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపాల్ మరియు ఓఎస్టి వి. హిమజ కుమార్, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటే శ్వర్ల నేత పాల్గొన్నారు. చిప్ప వెంకటేశ్వర్లు నేత మాట్లాడుతూ గతం లో హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుల్లో చేరాలంటే తమిళనాడులోని సేలం, ఆంధ్రలోని వెంకటగిరి ప్రాంతాలలో అడ్మిషన్ల ఉండేవని అక్కడ సీట్లు తక్కువ కాంపిటీషన్ ఎక్కువగా ఉండటం మూలంగా తెలంగాణ పిల్లలకు సీట్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో ఇన్స్టిట్యూట్ ను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాని కి వినతులు సమర్పించినప్పటికీ పెడచెవిన పెట్టిందన్నారు. మంత్రి కొండా సురేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతులు ఇవ్వగా కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతులు తీసుకొచ్చి హైదరాబాదులో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 60 సీట్లతో చేనేత, టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఓ ఎస్ డీ హిమాజా కుమార్, మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు తీసుకునే విద్యార్థులు పదవ తరగతి లేదా సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. జులై నెల ఒకటవ తేదీ నాటికి బీసీ మరియు జనరల్ కేటగిరి పిల్లలు గరిష్ట వయోపరిమితి 23 సంవత్సరాలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వారికి గరిష్ట వైయోప రిమితి 25 సంవత్సరాలు ఉండాలన్నారు. కోర్సు వ్యవధి మూడు సంవత్సరాలలో ఆరు సెమిస్టర్లు ఉంటాయని ప్రతి విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం రూ 25 వందలు స్కాలర్షిప్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి సం వత్సరానికి రూ 4050 రూపాయలు మాత్రమే ఫీజుగా తల్లిదండ్రులు చెల్లించాలన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం క్యాంపస్ నాంపల్లి హైదరాబాద్ కి దగ్గరలో వసతి సదుపాయాలు కల్పించబడతాయని తెలిపారు. చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పూర్తి చేసిన దరఖాస్తులు కమిషనర్ చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయం, చేనేత భవన్, మూడవ అంతస్తు నాంపల్లి హైదరాబాద్ కు రిజిస్టర్ పోస్టు ద్వారా గాని సంబంధిత జిల్లా సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ వారి కార్యాలయం నందు గాని సమర్పించాలని కోరారు. ఒకే విద్యా సంవత్సరంలో అన్ని సబ్జెక్టులు పాస్ ఐన విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం రూ"50 వేలు బహుమతిగా అందిస్తుందని చిప్ప వెంకటేశ్వర్లు అన్నారు. అనంతరం 20026-27 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ బొట్టు వెంకటేశ్వర్లు, డెవలప్ మెంట్ ఆఫీసర్ సోమ సుదీర్, యెలుగం చిన్నకొమురయ్య, సహకార సంఘాల అధ్య క్షులు పంతగాని శ్రీనివాస్, యెలుగం రవిరాజ్, కొలిపాక మదనయ్య, చిన్న భద్రయ్య, రాజేందర్, అడిగొప్పుల సంపత్, యెలుగం సాంబయ్య, కూరపాటి సంపత్, కుమారస్వామి, శంకర లింగం, దాసరి రాజశేఖర్, బొద్దుల సుప్రియ, చిలుక శ్రీధర్, మాటేటి రాములు పాల్గొన్నారు.

## అతివేగంతో ఆటోను ఢీ కొట్టిన కార్ నిండు ప్రాణాలు బలి



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 28:యాచారం మండలంలోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు ప్రమాదం 27.04.2026 సుమారు 08:30 గంటల సమయంలో డిఎస్ఆర్ గార్డెన్ సమీపంలో సుమారు 500 మీటర్ల దూరంలోజరిగింది.హైదరాబాద్ నుండి మాల్ వైపు వెళ్తున్న ఆటో నంబర్‌టూ28ఓ2724ను, అదే సమయంలో అధిక వేగంతో వచ్చిన స్విఫ్ట్ కారు నంబర్: టూ07జువీ1212 ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కొర్రా జాను తండ్రి కెర్యా, వయసు: 47 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్ అతని కుమారుడు కొర్రా నర్సా తండ్రితారాసింగ్, వయసు: 39 సంవత్సరాలు, వృత్తి రైతు,ఇద్దరూ కొర్రా తండా, నాగిళ్ల గ్రామం, మడ్గుల్ మండలం, రంగారెడ్డి జిల్లా నివాసులు, తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని వెంటనే మహోనియా హాస్పిటల్, మన్నేగూడ మరియు లైఫ్ స్టార్ హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ ఇద్దరూ మృతి చెందారు.

## మణికొండ ప్రాంతంలో తాగునీటి సంక్షోభం-తక్షణ చర్యలు అవసరం

**:సీతారాం దూలపాళ.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 28(నేటి శుభోదయ):ఇటీవల మణికొండ పరిసర ప్రాంతాలైన పంచవటి కాలనీ,శ్రీనివాస కాలనీ,హనుమాన్ నగర్,ఆల్కాపూర్ టౌన్‌షిప్,పుప్పాలగూడ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తీవ్రంగా తగ్గిపోయింది.పైప్‌లైన్ ద్వారా వచ్చే నీటి సరఫరా చాలా తక్కువ సమయం మాత్రమే ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూలపాళ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూగర్భ జలాలు కూడా తగ్గిపోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది.ఇండియా మెటరోలాజికల్ డిపార్ట్మెంట్ అంచనాల ప్రకారం ఎల్ నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సమస్య మరింత పెరగకుండా తక్షణ చర్యలు తీసుకోవడం అత్యవసరం.అందువల్ల,హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సివిరేజ్ బోర్డు అధికారులు వెంటనే స్పందించి..నీటి సరఫరా సమయం,పరిమాణాన్ని పెంచడం,తీవ్రంగా ప్రభావిత ప్రాంతాల్లో ట్యాంకర్ సేవలను పెంచడం,అన్ని వర్గాల ప్రజలకు సబ్సిడీ ధరలపై ట్యాంకర్ నీటిని అందుబాటులో ఉంచడం,ప్రత్యామ్నాయ నీటి వనరులను అన్వేషించడం,దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలు తీసుకోవాలి.తాగునీరు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి ప్రజల సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆయన తెలిపారు.

## వికలాంగుల పెన్షన్ ఆరు వేలకు పెంచాలి

**లేదంటే ఉద్యమం మరింత ఉదృతం చేస్తాం**

**ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 28 :షాద్‌నగర్, ఏప్రిల్ 28: వికలాంగుల పెన్షన్‌ను ఆరు వేలకు పెంచాలని డిమాండ్ చేస్తాం లేదంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు ఆశన్న భుజంగ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. షాద్ నగర్ స్థానిక యూనివర్సల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం కల్పించలేదని విమర్శించారు. మొత్తం రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం--2016 ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు కనిపించడం లేదన్నారు. గత బడ్జెట్‌తో పోల్చితే ప్రస్తుత బడ్జెట్‌లో కూడా వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల్లో వికలాంగుల వాటాను స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు చేయూత పెన్షన్ల పెంపు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొఘదటి ప్రమోద్ కుమార్ యాదయ్య రవీందర్ మురళీధర్ శంకర్ మనీలా జెస్సికా గౌసియా తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి


**: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు - జాతీయ స్థాయి పోటీలకు ట్రాక్‌ను సిద్ధం చేయాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణంలో ఉన్న అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను త్వరితగతిన పూర్తి చేసి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మాణంలో ఉన్న 400 మీటర్ల అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా సింథటిక్ ట్రాక్‌ను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.ఖమ్మం జిల్లాలో క్రీడా వసతులను మెరుగు పరచడం ద్వారా జాతీయ స్థాయి పోటీలను నిర్వహించే స్థాయికి తీసుకెళ్లాలని, దీని ద్వారా స్థానిక అథ్లెట్లకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఖమ్మం అథ్లెట్ల చిరకాల స్వప్నమైన సింథటిక్ ట్రాక్ నిర్మాణం త్వరలోనే పూర్తి కావాలని ఆకాంక్షించారు.అనంతరం మంత్రివర్యులు ఖమ్మం నగరం 18వ డివిజన్ లో పర్యటించి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శ్రీ రామ్ హిల్స్ లో కోటి 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ అధికారులు, జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ రేణుక ఎల్లమ్మ,కళ్యాణం

**తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన జోగిని రంగమ్మ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ, జాతర**



నేటిశుభోదయ: తలకొండపల్లి: తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన జోగిని రంగమ్మ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించడం జరిగింది.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిపించారు.తలకొండపల్లి మండలానికి చెందిన జోగిని రంగమ్మ తన సొంత ఖర్చులతో శ్రీశ్రీశ్రీ నవదుర్గ భవాని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని నిర్మించారు. ఆలయ అభివృద్ధి కోసం సుమారు 16 ఎకరాల 28 కుంటలలో శ్రీశ్రీశ్రీ నవదుర్గ భవాని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నీ జోగిని,తన కష్టా జీతంతో సంపాదించిన మొత్తం గుడిని కట్టించడం లక్ష్యంగా ఆమె కష్టపడ్డారు మంగళవారం దేవాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా. శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరని ఘనంగా జరిపించారు. జాతరలో తలకొండపల్లి గ్రామస్తులు చుట్టుపక్కల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## వ్యభిచార గృహాలపై సిసిఎస్ టీం మెరుపు దాడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ :నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు,సిసిఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ వాలి ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ ప్రియా నగర్ కాలనీలో వ్యభిచార గృహంపై మెరుపు దాడి నిర్వహించారు.ఈ దాడిలో 6 మొబైల్ ఫోన్లు,ఇద్దరు విటులు,ముగ్గురు విటురాళ్లు,రూ.33,010 నగదు స్వాధీనం చేసుకొని,తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించినైనది.

## చైల్డ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ :ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశానుసారంగా నిజామాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చైల్డ్ సేఫ్టీ అంశంపై ఎస్ ఆర్ జూనియర్ కళాశాల,విక్టర్ జూనియర్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో డబ్ల్యూఎస్ఐ పుష్పావతి,కో-ఆర్డినేటర్ రోజా,భరోసా సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళల భద్రత,బాలల రక్షణ,లింగ సమానత్వం,పితృస్వామ్యం,జెండర్ బైయాస్,సైబర్ నేరాల నివారణ,బాల్య వివాహాల నిర్మూలన భరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.మహిళలు,బాలికలు తమ హక్కులపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని,పితృస్వామ్య భావనలు,జెండర్ వివక్షను గుర్తించి ఎదుర్కోవాలని,సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని,బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత విస్తరించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.

## పేద రోగులకు అండగా ఆసుపత్రి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ : పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని,అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.నగరంలోని సుభాష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పలువురికి ఎల్వోసీ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నియోజక వర్గంలో అర్హులైన పేదలకు ఎల్ వోసీ ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు.నగరంలోని మాలపల్లికి చెందిన అహ్మది బేగం నరాల సంబంధిత వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రూ.5 లక్షల ఎల్ వోసీ అందజేశామన్నారు.పార్టీలకతీతంగా ప్రజల ప్రాణాలను కాపాడటమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఎర్రం లింగం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ :నందిపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ ఎర్రం సిలండర్ లింగం స్వయంగా పరిశీలించారు.పనుల్లో పాల్గొంటున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి మజ్జిక ప్యాకెట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఐరన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తీవ్ర ఎండల సమయంలో కూలీలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు.గ్రామంలోని ప్రతి కార్మికుడి ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు.

## సీఐ విశ్వేశ్వర్ కు ప్రశంసలు, నగదు,అందించిన సిపి



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 28 నేటి శుభోదయం: వరంగల్ జిల్లా గీసుగొండ మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి.విశ్వేశ్వర్ ను వరంగల్ నగర సిపి సన్ ప్రీతిసింగ్ అభినందించారు. గీసుగొండ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చూపిన ప్రతిభ, నిబద్ధతకు వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ ప్రశంసలు అందజేశారు.మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన క్రైమ్ రివ్యూ సమావేశంలో ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని అందించారు.గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్కా, తంబాకు,వంటి నిషేధిత పొగాకు ఉత్పత్తుల,విక్రయాలపై సీఐ విశ్వేశ్వర్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని నియంత్రణలోకి తీసుకువచ్చారు.మండలంలోని వివిధ గ్రామాలలో మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలు: యువత మత్తు పదార్థాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఇవి జీవితాన్ని సర్వనాశనం చేస్తాయని,జూదం (పేకాట/ఆన్‌లైన్ బెట్టింగ్)మద్యపానం,ముఖ్యంగా విద్యార్థులు, చిన్నపిల్లలు, వ్యసనాలకు గురికాకుండా నిఘా,అవగాహన కార్యక్రమాలను మండల స్థాయిలో చైతన్యం పరిచారని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,సీఐ విశ్వేశ్వర్ చూపిస్తున్న క్రమశిక్షణ, అంకితభావం ఇతర పోలీసు అధికారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రజాసేవలో పోలీసులు ఇదే నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ మోసాలకు అప్రమత్తంగా ఉండండి ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ హెచ్చరిక



నారాయణఖేడ్ ఏప్రిల్ 28 నేటి శుభోదయ ప్రతినిధి:ట్రేడ్ లైసెన్సులు, ఇంటి పన్నుల చెల్లింపుల పేరుతో క్యూఆర్ కోడ్లు పంపి డబ్బులు వసూలు చేసే మోసగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని మంగళవారం నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ సూచించారు. తన పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు క్యూఆర్ కోడ్లు పంపిస్తూ డబ్బులు చెల్లించాలని కోరుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. అలాంటి ఫోన్ కాల్స్, మెసేజ్ లను నమ్మవద్దని స్పష్టం చేశారు. వ్యాపారులు, గృహ యజమానులు ట్రేడ్ లైసెన్సులు, ఇంటి పన్నులు చెల్లించే సమయంలో తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయం లేదా అధికారిక సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎటువంటి అనుమానాస్పద కాల్స్ కు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు.

